నవశక్తి

Vol. 1, no. 4

(Jan. 5, 1938)

రాజమండ్రి, 1938

Record no. 682

NAVASAKTI   అణా   Telugu Weekly

నవశక్తి

కార్మిక కర్షకులారా! ఏకముగండు!!

సాలు చందా 3_0_0   ప్రచురణ: ప్రతిబుధవారం   సంపాదకుడు: మద్దూరి అన్నపూర్ణయ్య

సంపుటం ౧ } రాజమండ్రీ 5—1—38 { సంచిక

★ రష్యా నేతలు ★



(V) వాషిలావ్, (S) స్టాలిన్, (M) మాల్టావ్, (K) కాలినిన్

కొత్తపట్టణం డిఫెన్సు నిధి

జమా ఖర్చు వివరాలు

జిల్లా	విరాళాలు.	రు. అ. పై.
మద్రాసు.	మద్రాసు సివిల్ లిబర్టీస్ యూనియన్	20—0—0
నెల్లూరు.	సుబ్బరాజు గోపాలరావుగారి ద్వారా	53—0—0
గుంటూరు.	వాసిరెడ్డి [illegible]	10—0—0
	బారా శ్రీనివాసరావుగారి ద్వారా [illegible] నుండి	20—0—0
	మద్దిపాటి కృష్ణమూర్తిగారి ద్వారా	5—0—0
	దుర్భా హనుమవతీదేవి గారిద్వారా	4—0—0
కృష్ణా	వెల్లంకి విశ్వేశ్వరరావుగారి ద్వారా	10—0—0
	K. సిద్ధయ్యగారి ద్వారా (బందరు)	25—0—0
	K. అన్నయ్యగారి ద్వారా (నాగాయతిప్ప)	10—0—0
	చలసాని జగన్నాధరావుగారి ద్వారా (కవుతరం)	20—9—6
	,,	70—9—6
	,, (దివితాలూకా)	36—8—6
	బెజవాడ టౌనునుండి	19—4—0
	కొమ్మ శీతయ్యగారి ద్వారా (పెదముత్తేవిలంక)	19—12—0
	మేచనేని గోపాల కృష్ణయ్యగారి ద్వారా (ముస్తాబాదు)	26—0—0
	కడియాల గోపాలరావుగారి ద్వారా (కాటూరు)	116—0—0
	కాట్రగడ్డ రాజగోపాలరావుగారి ద్వారా (జమిగొల్వేపల్లి)	3—12—0
ప. గోదావరి	కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి ద్వారా	50—0—0
	ఉద్దరాజు రామంగారి ద్వారా (నర్సాపురం తాలూకా)	88—11—0
	గొట్టుముక్కల సూర్యనారాయణరాజుగారి ద్వారా (ఉండి)	41—0—0
ప॥ గోదావరి	యువజనసంఘం కాంగ్రెసు సోషలిస్టుపార్టీలు (భీమవరం తాలూకా)	50—0—0
	పిన్నంరాజు సూర్యనారాయణంగారి ద్వారా (మోగల్లు)	10—0—0
	దండు అప్పలరాజుగారి ద్వారా (నేలపోగుల)	8—0—0
తూ. గోదావరి	క్రొవ్విడి లింగరాజుగారి ద్వారా	5—0—0
	మద్దూరి అన్నపూర్ణయ్యగారి ద్వారా	35—0—0
	పెన్మెత్స సూర్యనారాయణగారి ద్వారా (ర్యాలి)	5—0—0
విశాఖపట్నం.	యువజనసంఘం, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీల ద్వారా	10—0—0
	మొత్తం.	772—2—6

విరాళముల జమ అక్షరాల ఏడువందల డెబ్బదిరెండు రూపాయిల రెండు అణాల ఆరు పైసలు.

ఖర్చు

	రు. అ. పై.
తపాలా	13—1—3
కోర్టు	311—10—6
ప్రయాణం	271—13—9
భోజనం, టిఫిను	45—12—9
పత్రికలు	5—12—0
స్టేషనరీ	3—5—0
పాదరు	20—11—3
జెరిజ.	672—2—6

ఖర్చు అక్షరాల ఆరువందల డెబ్బది రెండు రూపాయల రెండు అణాల ఆరు పైసలు మాత్రమే.

విరాళముల వసూలు.	772—2—6
డిఫెన్సు ఖర్చు.	672—2—6
నిల్వ.	100—0—0

డిఫెన్సుకమిటీ కోశాధిపతి కాట్రగడ్డ వెంకటనారాయణరావుగారి వద్ద నిల్వవున్న మొత్తం అక్షరాలా నూరు రూపాయిలు మాత్రమే

పై నిల్వ రు 100 లున్ను బాట్లివాలా డిఫెన్సు ఫండుకు విరాళముగా నిచ్చుటకు కొత్తపట్నం డిఫెన్సుకమిటీవారు 16—10—37 వ తేదీని జరిగిన సభలో తీర్మానించియున్నారు. అనివార్యములగు కారణములచే నీ లెక్కలు ప్రకటించుట ఆలస్యమైనందుకు చింతిల్లుచున్నాను. ఈ కేసు డిఫెన్సు సందర్భములో అనేకులు అనేకవిధముల సహాయము చేసియున్నారు. శ్రీ మాడభూషి వేదాంత నరసింహాచారిగారు డిఫెన్సు భారమును వహించి ముద్దాయిలతరఫున ముఖ్య న్యాయవాదిగాపనిచేసి కేసును అతి చాకచక్యముగా నడిపించినందులకు వందనములర్పించుచున్నాను.

కామ్రేడ్ S. V. L. నరశింహం, వింజమూరి అనంతాచారి, పి. రామచంద్రరావుగార్లు వగైరా న్యాయవాదులు కూడ చాల సహాయము చేసినందులకు కృతజ్ఞులము. గుంటూరుజిల్లా కాంగ్రెసు నాయకులు తెనాలికాంగ్రెసు కమిటీ కలసి చేసిన సహాయమునకు కూడ మా కృతజ్ఞతను వెల్లడించుచున్నాము. యువజనులు, సోషలిష్టులు చేసిన సహాయమునుగూర్చి వేరుగ చెప్పనవసరములేదు.

విరాళములు వసూలచేయుటలో యువజన సంఘాలు అతి ప్రాముఖ్యత వహించినవి. కృష్ణా, పశ్చిమగోదావరి నెల్లూరు జిల్లాలలో యువజనుల అద్భుతముగా పనిచేసిరి. వచ్చిన డబ్బులో మంచిభాగము కృష్ణాజిల్లా యువజనసంఘ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ చెలసాని జగన్నాధరావుచే వసూలుచేయబడినందుకు అతనిని ప్రత్యేకముగా అభినందించుచున్నాము.

ఇట్లు,

కొత్తపట్నం డిఫెన్సుకమిటీ, రాజమండ్రి 1—1—38 }

మద్దూరి అన్నపూర్ణయ్య
కార్యదర్శి

కాంగ్రెస్ కిసాన్ ఘర్షణ

కాంగ్రెసుకు మేము వ్యతిరేకులము కాము

★ కిసాన్ నాయకుల విజ్ఞప్తి ★

కాంగ్రెస్‌లో రైతు సంఘాలు అనవసరం

—"హిజ్ మాస్టర్స్ వాయిస్"—

"బీహార్ కాంగ్రెస్ వర్కింగు కమిటీ చేసిన తీర్మానం మాకు విషాదం గలిగించింది. అది రైతు సంఘాలలో పనిచేయువారు కాంగ్రెసుకు వ్యతిరేకులను వూహపై ఆధారపడివుంది. ఆ ఆరోపణ నిరాధారమైనదని మేము తిరస్కరించు తున్నాము. కాంగ్రెసును ఏవిధంగా నైన బలహీన పరచుట బుద్ధిలేని వి తక్కువ అని భావించుతున్నాము. కర్షకుల, కార్మికుల విప్లవప్రయత్నాల సమీకరణ ద్వారా స్వాతంత్ర్య పోరాటాన్ని నడుప గలిగింది కాంగ్రెస్ మహాసభయే నని మాపూర్తినమ్మకం. మేము రైతు సంఘాలలో పని చేయుచు రైతు ఉద్యమానికి కాంగ్రెసుకు అత్యవసరమైన సంబంధము చేకూర్ప దలచాము.

నవంబరు 22 తేదీ తీర్మానంలో కిసాన్‌సభ రైతు ఉద్యమం శాంతిమార్గాలను అను సరించాలనీ, లేనిచో కిసాన్ ఉద్యమ ఆశయాలకే నష్టంకలుగునని విపరించింది. ఈసందర్భంలో పాట్నాలో వేలకొలది రైతులు పాల్గొన్న ఉత్సవం శాంతిగాను క్రమ బద్ధంగాను జరిగిందనే సంగతి మీకు జ్ఞాపకానికి తెస్తున్నాము.

హెచ్చరికలు, తీర్మానాలను కొన్ని యెడల కొందరు దాటిపోవచ్చు. అట్టివి కిసాన్ సంఘ సభ్యులు గాని కాంగ్రెసువారూ చేసారు. అంతమాత్రంచేత ఆనేరాన్ని అందరికి ఆపాదించి కిసాన్ సంఘాన్ని ఆక్షేపించడం చాలా అన్యాయం. రైతులను జాగృత మొనర్చి వారిలో విప్లవ చైతన్యం కలిగించుచే కిసాన్ సంఘ ఆశయము. అట్టిది స్వాతంత్రోద్యమానికి తోడ్పడుతుంది గాన కాంగ్రెసు స్వాగత మివ్వాలిసింది. కాని కాంగ్రెసుకు వ్యతిరేకమని మాపై నిందలు మోపుచున్నారు.

రాష్ట్రకాంగ్రెసు వర్కింగుకమిటీ తీర్మాన ఫలితంగా, కిసాన్ సంఘాలన్నీ విప్లవ ప్రతికూలురచేతుల్లోకి పోతాయి. ఒకవేళ కాంగ్రెసు ప్రభుత్వంపోయి (అది అసాధ్యమైన విషయంకాదు) అభివృద్ధి నిరోధకుల ప్రభుత్వం ఏర్పడిన, కిసాన్‌సంఘాలను వెంటనే నిషేధించ వచ్చును; అపుడు ఏమనడానికీ వీలుండదు. కాబట్టి రాష్ట్రకాంగ్రెసు వర్కింగుకమిటీ తీర్మానం ఆలోచనా రహితమైనదనీ, మాంఘీరు జిల్లాకమిటీ తీర్మానం ఆమోదించి, కిసాన్ సభలకు యెనలేని అన్యాయం చేసిందని మేము భావించు తున్నాము.

మాంఘీరు జిల్లాకాంగ్రెసు కమిటీలో దాదాపు సగం మంది కిసాన్‌సంఘసభ్యులనే సంగతే కిసాన్ సంఘం కాంగ్రెసు కమిటీవిశ్వాసాన్ని చూరగొంటుందనడానికి నిదర్శనం. ఈ ఆకస్మిక ప్రహసనానికి కారణం మాకు అర్థం కావడం లేదు. చాంపరాన్ శరన్ జిల్లా కాంగ్రెసుకమిటీల తీర్మానాలను సమర్థించుట వర్కింగు కమిటీ ప్రతిష్ఠకు తగిన పనికాదు. రాష్ట్రవర్కింగు కమిటీ సభ్యుడైన వాని ప్రచారం, ఆదర్శాలకు సంఘర్షణ వస్తుందనే నెపంతో కాంగ్రెసు కమిటీలు ఆరి కట్టుట విస్మయం కల్గిస్తుంది. ఇది కాంగ్రెసు లోని సంస్కరణవాదులు ప్రజాఉద్యమ, ప్రజాసంఘాల పీక నొక్కే ప్రయత్నాలని మేము భావిస్తున్నాము.

ఏమైనా కాంగ్రెసుయెడల మావిశ్వాసం కుంటు వడదని, ఆ లక్ష్యంకొరకే పనిచేస్తామనీ మేము స్పష్టంగా చెప్పదలచుకొన్నాం. వర్కింగుకమిటీ తన నిర్ణయాన్ని పునర్విమర్శించుకొని, కిసాన్‌సభకు, కిసాన్‌సభలో పనిచేయు కాంగ్రెసువాదులకు జరిగిన అన్యాయాన్ని మాపుచేయాలని కోరుచున్నాము.

స్వామి సహజానంద సరస్వతి
జయప్రకాశ నారాయణ
ధన్రాజ్ శర్మ
కిసోర ప్రసన్‌సిన్హా
అవధేశ్వర ప్రసాద్ సిన్హా
(అ. భా. కాంగ్రెస్‌కమిటీ సభ్యులు)
జమునా కర్జీ
శివధారి సింగ్
బుధరాని శర్మ
సిత్‌వద్ర యాజిబైరేషి సింగ్
శ్యామ నన్దన్‌సింగ్
రాంషీ థాకూర్
జొగల్ కిషోర్
(శాసన సభ్యులు.)

సత్యమూర్తి ప్రాతికూల్యము

ప్రొఫెసర్ రంగా ఖండనము.

అఖిలభారత రయితుసభాధ్యక్షుడగు ప్రొఫెసర్ రంగా గారు ఎమ్. ఎల్. ఏ., ఈక్రింది ప్రకటనము గావించు చున్నారు:—

రయితు సభయెడల సత్యమూర్తిగారి ప్రాతికూల్యము యెంతమాత్రము ఆశ్చర్యము కలుగజేయుట లేదు. రయితు ఉద్యమము స్వతంత్రముగా వృద్ధియగుట ఆయన కెన్నడును యిష్టములేదు. రయితులు తమఆర్థిక రాజకీయ ముక్తికిగాను కాంగ్రెసుపై నాధారపడవలెనని ఆయన అభిప్రాయము. ఆయన ప్రతికూలముగా నున్నను రయితు సభయందలి మేము ప్రయత్నించి తత్సభకు బలము చేకూర్చు చుంటిమి. ఇప్పుడు ఆసభ చాలబలీయమగు సంస్థగానున్నది. దాని నెవ్వరు ఆపజాలరు. దాని నెదుర్కొనువారు జస్టిస్‌పార్టీవలెను, బ్రిటిష్‌సామ్రాజ్య తత్వము వలెను, పరాభూతులు కాక తప్పదు. కనుక కాంగ్రెసు వారితో నేర్పడును. రయితు ఉద్యమముతో ఐక్యము కలిగించుకొనకుండుదు గాక. కాంగ్రెసు బలపరుచుటకు మేము మాచేయగలిగినంతయు చేయుదుము.

ఒకపక్షము తమ యోగక్షేమములను దేశశాంతికై ఆహుతి చేసికొనినచో అది నిజమైన శాంతి యనిపించదు. ఇట్లు బలవంతముగా యేర్పరచబడిన శాంతి కలహములకును అసంతృప్తికే కారణమగును. ఒక పక్షముయొక్క ఆశల నర్థము చేసికొని దానికి న్యాయము జరుపవలెనని మరియొక పక్షము భావించినపుడే సదభిప్రాయము శాంతిరూపముగా ఫలింపగలదు. బీహారు అట్టి శాంతి ననేక్షించియే ముందంజవేసినది

కాంగ్రెసు రైతులను, జమీందారులను ఒక్క విధముగనే ఆదరించుచున్నది. న్యాయమైనట్టిపై ఉభయుల హక్కులను కాంగ్రెసు కాపాడగలదు. రైతులు తాము పనిచేసి నందుకు తగిన ప్రతిఫలమునకై కోరుచున్నారు. జమీందారులు తమభూములు రైతులకిచ్చి వారి యత్నములవలన లాభము పొందదలచి యున్నారు.

కాంగ్రెసు 1920 లో పునర్నిర్మాణమైన పిదప యిప్పటివరకును కాంగ్రెసు హక్కుల నెవరును ప్రశ్నింపలేదు. కాని, రెండుమూడు సంవత్సరముల నుండి కాంగ్రెసునందు విశ్వాసములేనివారు కొందరు బయలుదేరి కాంగ్రెసునుగురించి దుష్ప్రచారము కావించుచు దానియత్నముల కపార్థముచెప్పి జమీందారులకును రైతులకును కలహములుతెచ్చి పెట్టుచున్నారు.

మా అభిప్రాయమున బీహార్ తీర్మానము చాల సాత్వికముగ నున్నది. బాబూ రాజేంద్రప్రసాద్ గారు విశదరచినట్లు యీ తీర్మానము కిసాను సభను నిషేధింపవలెననుట కాదు. కాని కిసానుసభవారు గాని, వారి సభ్యులుగాని కాంగ్రెసుపేరుచెప్పి దేశములో ఆంతరంగిక కలహములు తెచ్చిపెట్టినచో తమమీద తామే అంశ తెచ్చికొనిన వారగుదురని జాగ్రత్తపరచుటకే పైతీర్మానము గావింపబడినది.

కాంగ్రెసుసభ్యులు రైతుసేవచేసి, వారిని విద్యావంతు లొనర్చి, వారి యోగక్షేమములను సంరక్షించుట ప్రశంసనీయమే. కాని దీనికై ప్రత్యేకముగా నొక సంస్థ అనవసరము. ఇట్లు కాంగ్రెసు అనేక ఉత్సాహకార్యములను పూనుకొనియున్నది. కానిప్రతి కార్యమును వేరువేరుగ సాగించుటకై సంస్థలను నెలకొల్పుచున్న, యిక కాంగ్రెసు భగ్నమైపోవునన్న సందేహములేదు. కాంగ్రెసుఅనేక ఉద్యమములను పూన్యుకొనినను దాని ఆశయము సంపూర్ణ స్వాతంత్ర్య వ్యాప్తియే. ప్రతికార్యమును దీనికొరకే జరుగవలెను. అట్టి ఫలిత ముపేక్షింపని ఉద్యమము కాంగ్రెసు పేరట జరగకూడదు. కిసాను సభవారు రైతులకును జమీందారులకును ఆంతరంగిక కలహము కల్గించినచో అది కాంగ్రెసు ఆశయమునకు భంగకరముగ నున్నది. జాతిలోని వివిధ పక్షములతో ఎపుడెట్లు ప్రవర్తింపవలెనో కాంగ్రెసుకు బాగుగా తెలియును. కాని కాంగ్రెసే వాటికి విధానముల నేర్పరచవలెనే గాని ప్రత్యేకులుగాని, ఒక సంఘము గాని భయపెట్టి, లేక దౌర్జన్యముపయోగించి కాంగ్రెసును శాసింపవలసిన అవసరములేదు.

[హరిజన పత్రికలో
మహాదేవ దేశాయి]

అతడు చప్పట్లు కొట్టలేదు

★ నీకిచి ఫ్యూజియునీ ★

యుద్ధ ప్రతికూలదినం ...

నేను హఠాత్తుగా గమనించాను. నిజంగా ఒక వింత రకం— ఆ హర్షధ్వనులలో అతడెందుకు పాల్గొనడు?

ఆ ఉపన్యాసకుని చీల్చుకుపోయే వాక్కులకు ప్రేక్షకులంతా హృదయపూర్వకంగా అనేకసార్లు చప్పట్లు గొట్టారు. తుపాన్‌లా కరతాళధ్వని హాలంతా రేగిపోయింది చాలామంది. ఉద్రేకంలో బిగ్గరగా ఏడ్చారు.

"నీవు చెప్పేది రైటు!"

"నిజం. నిజం!"

"పోలీసులు కామ్రేడ్స్ నందరినీ అరస్టు చేశారు!"

"వాళ్ళు ఆయుధసామగ్రి వృద్ధిచేస్తున్నారు. కాని నిరుద్యోగ భీమాఫండుకు.....!" ఇదీ ధోరణి—

ఈ సమయంలో హాలుచుట్టు పోలీసులు బారులు తీర్చారు. భయపెడుతూ కత్తులు ఎగరవేశారు. కాని మీటింగుకేమీ భంగం కల్గలేదు. ఉపన్యాసకుల విషయ పరిజ్ఞానం, యుద్ధపరికరాల అభివృద్ధివాటికయ్యే ఖర్చులగురించి వారివర్ణన, చాల నచ్చుతున్నది ప్రజలకు. మళ్ళా నూతనరక్త స్రవంతులకి, కాగితపు సంధులు, శాంతికోసమని చెప్పే కల్లిబొల్లి మాటలతో, ఎలా దారి తీస్తున్నారో వారు బయటపెట్టారు. భయపెడుతూ ఉన్న యుద్ధాన్ని నిరసించడానికి సమకూడిన ఆ మీటింగు, యుద్ధం పురికొల్పేవారిని విచారించే కోర్టుగా మారింది. గుంపులుగా చేరిన ప్రేక్షకులే జూరీ. ప్రాసిక్యూటర్ల ఉద్రేకపూరిత ఉపన్యాసాలను జూరీ తొందరగా గ్రహించింది. నిర్దయాపూర్వకమైన శిక్షవేయడంలో ఆలోచన, సందేహాలకు తావీయలేదు. హాలును చుట్టవేసిన పోలీసులు— విచారింపబడుతున్న క్రిమినల్ విధానానికి ప్రత్యక్ష ప్రతినిధులుగా ముద్దాయీల (యుద్ధాన్ని ప్రేరేపించేవారు) కున్నారు. పోలీసులు తాము దౌర్జన్యానికి పాల్పడితే, పోలీసు అల్లరిని ఉల్లంఘించడానికి తయారయే కార్మిక ప్రజా సామాన్యాన్ని ఎదుర్కొవలసివస్తుందని గ్రహించారు. ఈ ప్రతివాదులు— పోలీసులు— బాగా తెలిసికొన్నారీవిషయం. అందుకనే కత్తుల ప్రదర్శనంతోను, క్రూరపు చూపులతోనూ సంతృప్తిపడి ఊరుకొన్నారు.

యుద్ధాల్ని పురికొల్పేవారి విచారణ పూర్తిగా సాగుతూనే ఉంది.

కాని ఈ ఒక్క వెధవ ఎందుకంత నిర్లక్ష్యంగా ఉన్నాడు? వాడు నాప్రక్కన కూర్చున్నాడు. ఆపాలిపోయిన ముఖం మీద గాయపుమచ్చ వికారంగాఉంది. అతని కుడికన్నుక్రింద గడ్డపుబొమిక ఒదులుగా ముడతలుపడ్డ చర్మం ఉంది. బహుశా ఏదో కత్తిపోటు బొమికను నాశనం చేసి ఉంటుంది. ఈ ముడతలపైని కుడికన్ను అసాధారణమైన చూపు చూస్తున్నది. కూలివాడు ధరించే ఖాకీగుడ్డలు కట్టుకొన్నాడు. ఒక పెద్దరికం వచ్చిన కార్మికుడుగా అన్నివిధాల కన్పడ్డాడు. అతని పెదవులు గట్టిగా నొక్కిఉన్నాయి. ఉపన్యాసకునివంక కదలకుండా చూస్తున్నాడు.

వెధవ! అలా ఎందుకు చూస్తున్నాడు? ఉపన్యాసకుని ముఖంవంక తాను ప్రతివిషయం నోటుచేసుకొంటున్న సి. ఐ. డి. లా ఎందుకు చూస్తున్నాడు? వేరే చెప్పాలా? గతయుద్ధం తగిన శాస్తి ఈయలేదితనికి! ఆ గుర్తువంక చూడు. డబ్బుకు పెంటతినే కుక్క! ఇంకా వాడికేం కావాలి? లక్షల కొలది అమాయక కార్మికులను సమాధికి పంపిన తుపాకి, ఈ వెధవకోతి ముఖాన్ని ఎందుకు మంటగలుపలేదా అని విచారపడుతున్నాను!

నే నతనివంక కఠినంగా, సవాలు చేస్తున్నట్టుగా చూచాను. అతడు ఒక్కసారైనా చప్పట్లు కొట్టలేదు. ఒక్కసారయినా నోరు తెఱవలేదు. ఉపన్యాసకుని మాటలు అతన్ని ఏమీ కదలించనట్టు కనపడింది. ఒక క్రొత్త భావన నాకు స్ఫురించింది. సి. ఐ. డి. పనిలో క్రొత్తవాడైనా గావాలి, లేదా ఒక ముసలి కర్కోటమృగం—తోడేలయినా గావాలి వీడు.

"ఏయ్, ఇటు చూడు" అని అబిచాను బిగ్గరగా. నన్ను స్వాధీనంలో ఉంచుకోలేకపోయాను. ఉపన్యాసకుని విషయమే లెక్కచేయలేదు.

అప్పుడే అతని కళ్ళల్లో ఒక విచిత్రమైన వెలుగు కన్పించింది.

విచిత్రం! ఈ పిరికిపంద కూడా కొంత భావించగలడు. ఊ:

వాడు చప్పట్లు కొడదామని గాబోలు తన చెయ్యిని ఎత్తాడు. కాని మోకాళ్ళపై వ్రాలిపోయింది.

అతనికళ్ళు ఆ కాంతిలో ప్రకాశించినయి. ఒక్కక్షణంలో నా నాడుల లోని రక్తం గడ్డకట్టుకుపోయింది. అతని మోకాళ్ళపైన రెండు కృత్రిమ చేతులు పడివున్నాయి.

అతనికి చేతులులేవు.....

★ సోషలిజమే స్త్రీలకు స్వేచ్ఛ నిస్తుంది ★

ఆర్థిక స్వతంత్రం లేనిదే స్త్రీకి విముక్తిలేదు.

పూర్వకాలంనుంచి కూడా చాలామంది పురుషులు, బానిసత్వాన్ని అనుభవిస్తున్నా స్త్రీల దశ చాల ఉచ్చదశలో ఉందనడం అలవాటయింది. మన దేశంలో చదివే వాడికి వినేవాడు లోకువన్నట్లు ఒకఅధికారికి లోబడి ఉండాలనీ, స్త్రీ స్వాతంత్ర్య యోగ్యురాలు కాదనీ, "నస్త్రీస్వాతంత్ర్యమర్హతి" అంటూ వారికి దాస్యజీవన మనేపట్టా శాశ్వతం చేశారు. పైగా స్త్రీ బాల్యంలో తల్లిదండ్రులచేతా, కౌమారంలో భర్తచేత, వార్ధక్యంలో పుత్రులచేత రక్షణ పొందవలసిందే కాని స్వాతంత్ర్యానికి యోగ్యురాలు కాదని నిరంకుశంగా శాసించారు.

పాశ్చాత్య దేశాల్లో కూడా పోపులు కొన్నిశతాబ్దముల పూర్వము వరకూ స్త్రీ స్వాతంత్ర్య యోగ్యురాలు కాజాలదని సమర్థించేవారు. యిప్పటికీ యూరపులో కొన్నిభాగాల్లో స్త్రీ బానిసగానే ఉంది. ఇక మన హిందూస్త్రీని భర్తకి అర్థాంగి అని చెప్పి భర్త చనిపోతే సహగమన మనే పేరుతో భర్త శవంతో కలిపి కట్టి బలవంతముగా తగులబెట్టేవారు. ఈ అర్ధాంగి నియమం భర్తతో సహగమనాని కిచ్చేరు. కాని మిగతా వాటిల్లో స్త్రీలకొక వ్యవస్థ, పురుషుల కొకవ్యవస్థ, స్త్రీలకొక శాసనం, పురుషులకొక శాసనం ఉన్నాయి. నేటికినీ కొన్ని శాసనాలున్నాయి. పతివ్రతా ధర్మమని చెప్పి భర్త చస్తే భార్యని నిర్బంధ వైధవ్యానికి బలిచేస్తూన్నారు.

శ్రీమతి మహీధర సీతాదేవి.

కొన్నివేల సంవత్సరాల నుంచీ స్త్రీలకి విరుద్ధంగా పురుష పక్షపాతాన్ని వహించింది సమాజం.

స్త్రీలకి మతంలో, ఆచారంలో సంఘ నియమాల్లోను వేరు స్థానమే నేటి సమాజం గట్టిగా శాసిస్తున్నది.

విజ్ఞానశక్తి నశించేలాగ బాల్యం నుంచీ మూఢమతవిశ్వాసాన్ని బోధిస్తూ స్త్రీల నధోగతిపాలు చేస్తున్నారు. నేటికనీదేశం అంతటా అతిబాల్య వివాహం విద్యా నిషేధం అమల్లో ఉన్నాయి. స్త్రీలు విద్యార్థులు కారని అంతఃపురమూ, పరదా మొదలైన సహించరాని కృత్రిమ నియమాలు స్త్రీలకై కల్పించబడినాయి. మతగ్రంధాలన్నీ స్త్రీల పవిత్రతను గురించే ఘోషిస్తూన్నాయి. స్త్రీలకి ముఖ్యమైన బానిస సంకెల ఒకటి శాశ్వతమై ఉంది. అది ఆర్థిక దాస్యం! యిప్పటికినీ కొన్ని మహిళాసంఘాలు యీ విషయాన్ని గ్రహించటం లేదు.

పాశ్చాత్య దేశాల్లో స్త్రీ స్వాతంత్రోద్యమం బయలుదేరింది. భారత దేశంలో కూడా ఇప్పుడిప్పుడే ఆరంభ మగుతున్నది స్త్రీజనోద్యమం.

కాని పురుషులు యేవిధమైన స్వాతంత్ర్యము నివ్వ కోరుతున్నారో దానితో స్త్రీలు స్వతంత్రురాండ్రు కాగల్గుదురా? ఆర్థిక స్వాతంత్ర్యము లేనంతవరకూ వివాహం వారి జీవనానికి వృత్తి ఐనంత వరకూ స్వాతంత్ర్యం, స్వరాజ్యం అనడం వట్టికల్ల.

స్త్రీ ఒకరి సంపాదన మీద ఆధారపడ కుండడమే ఆర్థిక స్వాతంత్ర్యము యొక్క ఉద్దేశ్యము. నేటి

(14 వ పేజీ చూడండి)

పాటకపు జనం జాతీయ పోరాటంలో ఎలా పాల్గొనాలి?

జాతీయత అంటే?

జాతీయత అప్పుడే పుట్టి పెరుగుచున్న పెట్టుబడిదారీ విధానానికి లక్షణం. పూర్వపు భూస్వామ్యపద్ధతి అమల్లోఉండి దేశంలోఉండే చిన్న చిన్న రాజులు వాళ్ళలో వాళ్ళు రాజ్యకాంక్షతో పోట్లాడుకుంటూ దేశంలో సార్వజనికమైనభాష, పరిజ్ఞానం, ఆర్థికవిధానం లేనప్పుడు పూర్ణవికాసంచెందిన జాతులుండేవి కావు. దేశాన్నంతా ఒకవిధమైన ఆర్థికవిధానంతో కట్టివేయగల, విస్తారోత్పత్తి విధానం అమల్లోకి వచ్చిన తరవాత, పెట్టుబడిదారీవిధానం అమల్లోకివచ్చిన తరవాత జాతులేర్పడ్డవి. పారిశ్రామిక విప్లవమువచ్చిన తరువాతనే, పూర్వపు భూస్వామ్యపద్ధతిని క్రమనాశనముచేసి దానిస్థానే పెట్టుబడిదారి విధానము విజృంభించినప్పుడే, ఇగ్లాండు, అమెరికా, ఫ్రాంసు, జర్మనీ, ఇటలీలు, జాతిస్వత్వములు గలవైనవి. అయితే పాశ్చాత్యదేశాలలో ఒక్కొక్కజాతి ఒక్కొక్కరాజ్యశాసనముగా (State) నేర్పడ్డవి. తూర్పుదేశాలలో అంటే, ఆస్ట్రియా, హంగేరీ, రష్యాలలో పెట్టుబడివాటీ విధానము బలముగాఉండి జాతీయస్వత్వము సంపాదించిన ఇంగ్లాండు అమెరికా, మొదలైన దేశాలలో స్వదేశీమార్కెటునుమించి యెక్కువగా ఉత్పత్తిసాగుతూన్నకొలది, విదేశీ మార్కెటులకోసం వలసరాజ్యాలకోసం పోరాటం యెక్కువైంది. వలసరాజ్యాలకోసంచేసే పరుగులో మనజాతి ముందంటే మనజాతి ముందంటారు. మనకే హక్కుందంటారు. ఈవిధమైన జాతీయత, ఇంగ్లాండు, అమెరికా, ఫ్రాంసులది. హిట్లరు ముసులోనీలది. పెట్టుబడిదారీ ఉత్పత్తివిధానం మూలకంగానే దేశంలో ప్రజలకొనుగోలు శక్తి పడిపోయి, దేశంలో సరుకులమ్ముడు పోకపోతే దాన్ని మరుగుపుచ్చి, కాలనీలు లేకపోవటం వల్లనని ఇతర విదేశీమార్కెటులు దొరకక పోటీ జరుగుతున్నందు వల్లనని మరుగుపుచ్చి తప్పుడు ప్రచారంచేస్తారు. అంతేకాదు. పెట్టుబడిదారీ దేశాల్లోగూడ పరిశ్రమలలో వెనుక ముందున్న దేశాలున్నవి. అందువల్ల విదేశీ సరుకుల పోటీ అక్కడకూడ ఉన్నది. అంటే స్వదేశీ మార్కెటుకోసం పెనుగులాడటం అక్కడా ఉన్నది. దానిమూలకంగా జాతీయోద్యమం పెట్టుబడిదారీ విధానం ఉన్న దేశాల్లో పెట్టుబడిదారులచే లేవకొట్టబడుతుంది.

అనేక జాతులుగలవి ఒక్కొక్క రాజ్యశాసనముగా ఏర్పడ్డవి. ఇందుకు సూత్రము ఒక్కటే. భూస్వామ్యపద్ధతి బాగుగ క్షీణదశను పొంది పెట్టుబడి విధానము బలముగా నున్నవి ప్రత్యేకరాజ్యములైనవి. అవి పశ్చిమదేశాలలో తూరుపుదేశాలలో పెట్టుబడిదారీ విధానం బలంగా లేక, భూస్వామ్యపద్ధతి యింకాపోకపోవటంచేత, ఆర్థిక స్వత్వమేర్పడక వెనుకబడ్డజాతులు రాజకీయంగా ముందుకువచ్చిన జాతుల క్రింద చేరిపోయినవి.

కాని తూరుపుదేశాల్లో అంటే తూర్పు యూరపు దేశాల్లో గూడ పెట్టుబడి విధానం పెరుగ మొదలుపెట్టింది. రాకపోక సాదనాలు వ్యాపారవృద్ధి అవుతున్నాయి. పెద్దపెద్దపట్టణాలు పెరుగుతున్నాయి. జాతులు ఆర్థిక పుష్టిని పొందుతున్నాయి. వీటికి లొంగి వెనుక పడియున్న జాతులపై యీ ప్రభావం పడ్డది.

వాటి నిశ్చల జీవనంలో చలనం ఏర్పడ్డది. కాపిటలిస్టులక్షణాలతో కూడుకున్న పార్లిమెంటులు (ఆస్ట్రియాలో రీచస్టా) (రష్యాలో 'డ్యూమా') వార్తాపత్రికలు, నాట్యరంగాలు జాతీయభావ విజృంభణానికి దోహదంచేశాయి. కాని వెనుక బడిఉన్న దాస్యజాతులు తమజాతీయ భావాలకు తగిన కార్యసాఫల్యత పొందలేక పోయినవి. పాలకజాతులంత సుళువుగా వదలి పెట్టేవారు కారు.

ఒక్కమారు అనచేసిన జాతీయభావము విజృంభించి, ఉద్యమమై పెద్ద పోరాటమైనది. కాని యీ పోరాటము, ఒక జాతికి యింకొక జాతికి మొత్తముగా జరుగలేదు. అధికారంలో ఉన్న పాలకవర్గము నకును, అణచబడి యున్న జాతులలోని పాలకవర్గమునకును జరిగినది. అధికారజాతిలో పాలకులైన బూర్జువా వర్గంమీద, దాస్యంలో ఉన్నజాతిలోని ఛోటా బూర్జువావర్గం వారు పోరాటం నడపవచ్చు. లేదా, అందులోని భూస్వాములమీద యిందులోని వ్యవసాయ బూర్జువాలుపోరాడవచ్చు. లేదాఅందులోని పాలక బూర్జువాలమీద యిందులోని వ్యవసాయ పారిశ్రామికబూర్జువాలు మొత్తం పోరాటం నడపవచ్చు. మొత్తం మీద బూర్జువాలు మాత్రం నాయకపాత్రను నిర్వహిస్తారు.

కామ్రేడ్ పి. వి. శివయ్య, బి. యస్. సి.

అప్పుడప్పుడే విజృంభిస్తున్న బూర్జువాలకు తమ సరుకుల నమ్ముకుంటానికి మార్కెటులు కావాలి. మార్కెట్లకోసం జరిగేపోటీలో ఏజాతి బూర్జువాలు విజయమందితే, ఆజాతి బూర్జువాలది ఆర్థిక ప్రపంచంలో పైచేయి అవుతుంది. కాబట్టి ముందు స్వదేశీమార్కెటు ను చేతలంకించు కోటానికి ప్రయత్నం చేస్తుంది. కాబట్టి జాతీయపోరాటం మార్కెటులో పుట్టుతుంది.

కాని సామ్రాజ్యవాదులు ఊరుకోరు. తమ చేతులో అధికారం ఉంది కాబట్టి, స్వదేశీ బూర్జువాలను సులభంగా వదలరు, స్వదేశవ్యాపారం పెరగకుండా చట్టాలు విర్మిస్తారు, భాష, విద్య, మతం, ఇష్టమువచ్చే చోటికి పోయే స్వేచ్ఛను అన్నిటిని అరికట్టుతారు. ఎన్నికలను అరికట్టుతారు. ఇక నేముంది, అన్నిముఖాల నిర్బంధవిధానం అమల్లోకి వస్తుంది. వీటివల్ల పాలకజాతి బూర్జువాలకేగాక అసలు పాలకవర్గానికిని లాభం. ఈవిధంగా అన్నివిధాల వత్తిడి చేయబడి, మెసలవీలులేక దాస్యజాతిబూర్జువాలు ఉద్యమం లేవకొట్టుతారు. దేశీయప్రజలకు, "మాతృభూమి" అని, కష్టాలల్లో ఉన్నదని, స్వతంత్రము సంపాదించి ఋణవిముక్తులు కావాలని చెప్పుతారు. వీరు తమలాభమే దేశంమొత్తం లాభం అని అంటారు. ఈఉద్బోధనతోటి ప్రజాసామాన్యం గూడ జాతీయోద్యమ ప్రవాహంలోబడి కొట్టుకుపోతారు. పాలకవర్గంయొక్క నిర్బంధవిధానం వాళ్ళనుగూడ బాధిస్తుంది. కాబట్టి ఏ జాతీయోద్యమమైనా ప్రజాసామాన్యము అందులో చేరటాన్నిబట్టి బలపడుతుంది. పాటకపుజనం(ఫ్యాక్టరీకూలీలు,వ్యవసాయపు కూలీలు) తమకున్న వర్గవైతన్యాన్నిబట్టి, తమసంఘబలాన్నిబట్టి, అప్పటికి సంఘంలో వృద్ధిపొందిన వర్గకలహాన్నిబట్టి జాతీయోద్యమంలో చేరుతారు. బూర్జువా పతాకం క్రిందికి వస్తారు. లేదా వర్గచైతన్యం సంఘబలం ఉన్న పాటకపుజనం తమ స్వంతపతాక క్రిందనే చేరుతారు. ఇక కర్షకులు నిర్బంధ విధానమునుబట్టి ఉద్యమంలో చేరుతారు. నిర్బంధం పల్లెటూళ్ళకు గూడ పాకితే వాళ్ళుగూడ వెంటనే జాతీయోద్యమంలోకి వస్తారు.

ఇంటువంటి పరిస్థితుల మీద ఆధారపడి జాతీయోద్యమం ప్రజాసామాన్యంలోకి పాకటం లేదా పంతుచితమై చిన్ని చిన్ని పోరాటాలుగా తేలిపోవటం సంభవిస్తుంది.

కాని జాతీయోద్యమం అన్నిదేశాలల్లో ఒకేతీరున ఉండదు. అది ప్రత్యేక అవసరాన్ని బట్టి ఉంటుంది. ఒక చోట, వ్యవసాయపుటవసరం. ఒకచోట, భాష అవసరం, మరొకచోట పౌరస్వత్వపు హక్కులు, వేరొకచోట మతం.

ఈవిధంగా జాతీయోద్యమంలో ప్రత్యేక అవసరాన్నిబట్టి ప్రాముఖ్యత వహిస్తాయి.ఇందువల్ల తక్కినవి విస్మరించటంగాదు. జాతీయోద్యమం వస్తుతహా బూర్జువా ఉద్యమమని, ప్రజాసామాన్య మందులో చేరినందువలన పైకది ప్రజాసామానోద్యమంగా అవుపడుతుందని చెప్పాము. కాని ప్రజాసామాన్యము జాతీయోద్యమంలో చేరకుండ ఉండవచ్చునా?

దేశంలో జాతీయభావాలు పెరుగుతున్నకొద్దీ, స్వదేశీ మార్కెటుకోసం పోరాటం వృద్ధిఅయినకొద్దీ, దేశంలోఉన్న విదేశీబూర్జువా గవర్నమెంటు నిర్బంధ విధానాన్ని యెక్కువచేస్తుందని, అది ఒక్కమార్కెటుకే సంబంధించక సర్వతోముఖంగా విజృంభించుతుందని తెలుసుకున్నాం. ఎప్పుడు, భాషను, విద్యను, వృత్తులను అరికట్టారో అప్పుడు ప్రజాసామాన్యం యొక్క అభివృద్ధి స్వేచ్ఛగాసాగదు. అరికట్టబడుతుంది. విద్యను దేశభాషలో చెప్పటానికి వీలులేకపోయినా ఎక్కువ స్కూళ్ళు లేకపోయినా, ఉన్నవి మూసివేసినా ప్రజాసామాన్యంయొక్క పరిజ్ఞానం అభివృద్ధిగాదు. పరిశ్రమలు వృద్ధిగాక పెద్దపెద్దఫాక్టరీలు లేకపోతే, చిన్నచిన్న పరిశ్రమలలో చేతిపనులలో చిక్కున్న బీదలు వ్యాపాస్తులవలెనే పోటీచేస్తారు. వారిలో ఐకమత్యము కుదరదు. ఈ పరిస్థితులను ఆధారంచేసుకొని స్వదేశీ బూర్జువాలు, విదేశీబూర్జువాలు ఏకంగా వాళ్లను దోచుకుంటారు. వాళ్ల దైనందినమైన బీదతనం, శాశ్వతమౌతుంది. అందువలన బీదలు, ప్రజాసామాన్యం, కార్మికులు కర్షకులు జాతీయోద్యమంలో పాల్గొనాలి. అలాపాల్గొని జాతీయ పోరాటాన్ని త్వరగా విజయవంతంచేయకపోతే మరో నష్టం కూడా ఉన్నది. విదేశప్రభుత్వము దేశంలో ఉన్నంతవరకు, పెట్టుబడిదారులైన భాగ్యవంతులకు,

(8వ పేజీ చూడండి)

ఋణనివారణ చట్టము.

సెలక్టు కమిటీ సవరణలు

వ్యవసాయదారుల ఋణ నివారణ

బిల్లులో మార్పులు.

మద్రాస్ శాసనసభలచే చర్చించబడిన ఋణనివారణ చట్టం సెలెక్టుకమిటీకి పంపబడింది. సెలెక్టు కమిటీ డిశెంబరు 28, 29, 30 తేదీలందు సమావేశమై కొన్నిమార్పులు గావించినది.

8 (1) బిల్లులో 1937 అక్టోబరు 1 వ తేదీనాటికి వున్న ఋణాలపై వడ్డీ రద్దుఅను షరతును 1932 అక్టోబరు 1 తేదీనాటికి పూర్వముచేసిన ఋణాలకు మాత్రము వర్తించునని సవరించారు.

(2) బాకీదారుడు తాను తెచ్చుకొన్న అసలు మొత్తమునకు రెట్టింపు చెల్లించియుండినచో బాకి మొత్తము రద్దు చేయబడును.

(3) బాకీదారుడు చెల్లించిన మొత్తం అసలుకు రెట్టింపునకు తక్కువయినప్పుడు, ఆరెండుమొత్తాలకు భేదంగాని, లేక అసలుగాని ఏమొత్తం తక్కువయిన ఆమొత్తం చెల్లించవలయును.

9 1932 అక్టోబరు 1 వ తేదీ తరువాత చేసిన ఋణములు యీక్రింది విధంగా తగ్గించబడును.

(1) బాకీలపై నూటికి సంవత్సరానికి 5 కు మించి వడ్డీ లెక్కించరాదు. 5 కు మించినచో వడ్డీక్రింద బాకీదారుడు చెల్లించిన మొత్తంలో నూటికి 5 చొప్పున వడ్డీక్రింద చెల్లుబడి అయిన మొత్తంపోగా, మిగిలినదానిని అసలుక్రింద జమ కట్టవలెను.

11. ఈచట్ట ప్రకారము యివ్వతేలిన ఋణములపై, ఈలక్ష్య అమలులోనికి వచ్చు తేదీనుండి నూటికి సంవత్సరానికి రు 6—4—0 చొప్పున అనగా సంవత్సరానికి రూపాయికి అణా లేక నెలకు రూపాయికి దమ్మిడీనుంచి వడ్డీ రేటు వుండరాదు.

12 ఈచట్టం అమలులోనికి వచ్చిన తరువాత వ్యవసాయదారుడు చేయు ఏఅప్పుపైనను వడ్డీ నూటికి రు 6—4—0 మించి వుండరాదు.

అయితే అవసరమని తోచినరాష్ట్ర ప్రభుత్వము వడ్డీ రేటును మార్చుతూ ప్రకటన చేయవచ్చును.

13. హిందూ జాయింటు కుటుంబములో కొందరు వ్యవసాయదారు నిర్వచనము క్రిందకువచ్చి కొందరు రానిచో, ఋణదాత, వ్యవసాయదారులు కాని వారి నుండి రావలసిన వారివంతు బాకీని, పూర్తిగా రాబట్టుకొనవచ్చును. వ్యవసాయదారు అయిన వారిబాకీ యీచట్టము ననుసరించి తగ్గించబడును.

14. వ్యవసాయ దారునివలన 1907 మద్రాసు ఎస్టేటులాండ్ ఆక్టుక్రిందికి వచ్చు భూస్వామికి చెల్లించవలసిన మక్తాలు 1345 ఫసలీ అనగా 1935 జూన్ వరకు బకాయీలు రద్దు అగును.

అయితే 1938 సెప్టెంబరు 30 తేదీ లోగా 1937 మక్తాయు, 1939 సెప్టెంబరు 30 తేదీ లోగా 1936 మక్తాయు పూర్తిగా చెల్లించిననే పూర్వపు బకాయి పూర్తిగా రద్దగును. లేనిచో రెండుఏండ్ల మక్తాలో ఎన్నవవంతు చెల్లించునోమొత్తంబకాయి అదేవంతున రద్దుచేయబడును. 1939 సెప్టెంబరు 30 వ తేదీకి అసలు ఏమీచెల్లించ లేకపోయిన అసలు బకాయి ఈరెండు సంవత్సరాల మక్తా అంతా బాకీతేలి అలాగే వుండును.

[ఈసెక్షను జమీందారులకు 2 సంవత్సరాల మక్తా వసూలు గ్యారంటీ చేయుచున్నది. సాధారణంగా 1935 సం॥లోపు బకాయిలు జమీందారు వసూలు యిదివరకే చేసివుంటాడు. ఉన్నబకాయిలు కూడా: 36; 37 సంవత్సరాల మక్తాలు చెల్లించిననే రద్దగుచున్నవి. అసలు బకాయి మక్తా చెల్లించలేక పోవుటవల్లనేగదా! అట్టిచో రెండు సంవత్సరాల మక్తాలకు, పూర్వపు బకాయిలకు ముడిపెట్టుటచే, ఆచరణలో, మక్తాయివ్వ శక్తిలేని రైతుకు యీ చట్టంవలన కించత్ లాభంకూడా లేకుండా పోతూంది. సం-]

16. జమీందారులు తమకు 1935 సం॥ పూర్వము రావలసిన మక్తా బకాయిలు రాబట్టుకొనుటకు, ఈచట్టం అమలులోనికి వచ్చినప్పటినుండి, 1938 సెప్టెంబరు 30 వ తేదీవరకు దావాలు చేయరాదు. ఆతేదీలోపల మక్తాదారు 1937 సం॥ రవు మక్తాచెల్లించినచో తక్కిన బకాయి రాబట్టుకొనుటకు 1939 సెప్టెంబరు 30 వ తేదీలోపల దావా చేయరాదు.

17. ఏప్రియల్ 1938 సం॥ 1 వ తేదీతో కాలదోషం పట్టుపత్రాల విషయంలో తప్పు తక్కిన కేసులలో 1937 అక్టోబరు 1 వ తేదీ తరువాత డిక్రీలు పొందినచో, అయినకోర్టు ఖర్చులలో ఈఆక్టు ప్రకారం తగ్గించబడిన ఋణాల కగుఖర్చులు మాత్రమే ఋణదాతకు యిప్పించబడును.

మినహాయింపులు

ఈబిల్లురాష్ట్రప్రభుత్వానికి యివ్వాలసిన, శిస్తు, తక్కావీ అప్పు వగైరాలకును,

ఇల్లు తాకట్టుపెట్టి, మున్సిపాలిటీ, కాంటోన్ మెంటు, యూనియన్ వద్దపుచ్చుకొన్న అప్పులకు,

ల్యాండ్ మార్టగేజిబ్యాంకు, కోపరేటివ్ సొసైటీల వద్దను పుచ్చుకొన్న అప్పులకును,

1913 సం॥ పుకంపెనీస్ చట్టముక్రింద రిజిష్టరయిన, కంపెనీలవద్దగాని ఇంగ్లండులో రిజిష్టరయిన కంపెనీలవద్దగావి పుచ్చుకొన్నబాకీలకును యీ బిల్లు వర్తించదు.

ఇంకా ధర్మ కర్తృత్వమును సరిగా నిర్వర్తించక పోవుటచే యివ్వదేలిన బాకీలకును, మనువర్తిక్రింద చెల్లించవలసిన బాకీలకును స్త్రీకి చెల్లించవలసిన బాకీలకును,

అబాకీ 3వేలరూపాయలకు మించనిచో ఈ బిల్లు వర్తించదు.

వ్యవసాయ కూలీకిగాని, యితరగ్రామ పనివారలకుగాని, కూలి బాకీపడినచో అట్టి బాకీలకు ఈ బిల్లు వర్తించదు.

[మొత్తంపై గ్రామ గ్రామాన రైతులు, కూలీలు సభలు జరిపి యీ బిల్లును విశాలమొనర్చ వలసినదిగా ఆందోళనచేయుచుండ, సెలెక్టుకమిటి ఆమొరను చెవినిడలేదు. పైగా 1932 వరకు చేసినబాకీలపై మిగిలియున్న వడ్డీలను మాత్రమే తగ్గించాలని సంతుష్టివరచారు. ఈ మార్పుకు వారుసూచించే కారణం ఆర్థికదుస్థితికి ముందుపుచ్చుకొన్న బాకీలకు తర్వాత పుచ్చుకొన్నబాకీలకు వివక్షణ చూపాలనియట. ఆయితే దుస్థితికి ముందుపుచ్చుకొన్న బాకీలను, ధాన్యము ధరలపతనము ననుసరించి తగ్గించుటన్యాయంకాదూ?

రైతుసంఘాలు ప్రజలు అంతా ఈ బిల్లును వ్యవసాయకూలీలు, గ్రామాలలోని సాంఘిక సేవలు చేయు చేతిపనివారు, యివ్వవలసిన బాకీలకు కూడా వర్తింపచేయాలని ఏకకంఠంగా పలికారు. సెలెక్టుకమిటీ అట్టి మార్పేదీ చేయలేమ. శాసనసభ అయినా చేస్తుందని ఆశించుతాము,

వ్యవసాయదారుల నిర్వచనంలో మక్తాదారుక్రింది కౌలుదార్లనుకూడా చేర్చారు. ప్రజాభిప్రాయాన్ని యీ చిన్నవిషయంలోనైనా పాటించినందులకు సంతోషం. సం-]

(5 వ పేజీ తరువాయి)

పాటకపుజనాలకు మధ్యనున్నసాంఘిక సంబంధా లనేకం మరుగుపడిపోతాయి. పాటకపు జనాలకు జరిగిన ప్రతిహానిగూడ విదేశీప్రభుత్వంవల్లనే వచ్చిందని ఒక అభిప్రాయం యేర్పడుతుంది. సాంఘికమైన మూఢవిశ్వాసాలనేకం నిలిచిపోతాయి. అందువలన పాటకపుజనం సాంఘికంగా బాగుపడాలన్నా విదేశీ గవర్నమెంటుపోవాలి. అంతేకాదు పాటకపుజనానికి వర్గజ్ఞానంతో కలియని రాజకీయవ్యక్తిత్వం తేగలిగినట్లయితే స్వదేశీబూర్జువాలకు వుపయోగం. విదేశీ గవర్నమెంటును పోగొట్టి వాళ్లఅధికారం యెక్కువకాలం చెలాయించవచ్చు, అందుకని జాతీయోద్యమం వాళ్లచేతుల్లో ఉన్నంతవరకు, పాటకపుజనాలకు వర్గజ్ఞానంరాకుండా ఉండేందుకు, తగిన కార్యమక్రమాన్ని బెట్టిజాతీయపోరాటాన్ని పెంచచూస్తారు. ఉద్యమానికి కాలనిర్ణయం లేకుండా పొడిగిస్తారు. ఈలోపల తమ వలలోబడి తమను బలపరచుతున్న పాటక ప్రజలశక్తి నిచూపి, కావలసిన హక్కులు కొలదిగా గుంజుతారు. కాబట్టి పాటకపు జనం జాతీయ పోరాటంలో పాల్గొనటమేకాదు. వర్గవ్యక్తిత్వంతో పాల్గొనాలి. జాతీయపోరాటం పొడుగుకాకుండా, తమశక్తి యెక్కువ వృథాకాకుండా, త్వరలోముగించేటట్లు పోరాటానికి నాయకత్వం వహించాలి.

ఇవి ఇంచుమించుగా జాతీయోద్యమం యెక్కడిదైనా ఉండేలక్షణాలు, దీనికి హిందూదేశం విరుద్ధం గాదు.

నేటిప్రపంచం

డిశంబరు 29 వ తేదీనడబ్లిన్‌లో ఒక మహోత్సవం. 15 ఏండ్లు బ్రదికిన "ఐరిష్‌ఫ్రీస్టేట్సు"అంతమందినది. నూతనరాజ్యాంగం ప్రకారం 'ఐర్లండు' "ఐర్"అయినది. ఈనూతన శాసనంలలో బ్రిటిష్‌ప్రీవీ కౌన్సిలులాంటి 'కౌన్సిల్ ఆవ్ స్టేట్' ఉంటుంది. ఇది 7ఏండ్లకొకసారి పార్లమెంటరీ ఓటర్లచే ఎన్నుకోబడిన ప్రెసిడెంటుకు సలహాలనిస్తుంది. ఈ నూతన శాసనంవల్ల ఐర్లండుకు సంపూర్ణస్వాతంత్ర్యం సంపాదించినదా? ప్రజాస్వామిక (రిపబ్లిక్) దేశమయినదా? లేదు. ఐర్లండు బ్రిటిష్ ప్రభుత్వంతో విడిపోయినా ఇంకా ఇది రిపబ్లిక్‌కాదు. శాసనబద్ధంగా ముందుకుపోతూ, ఏరోజున కావాలంటే, ఆరోజున 24 గంటలలో 'రిపబ్లిక్' ఏర్పరచవచ్చునన్నాడు డివేలరా! ఇదీ గాక బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటన ననుసరించి ఉత్తర ఐర్లండు-అలస్టర్ రాష్ట్రం మాత్రం బ్రిటన్ క్రిందనే ఉంటుందట. ఇంకా ఈనూతన శాసనంవల్ల ఆట్టేమార్పు జరుగలేమ అంటుంది బ్రిటన్. అయితే డివేలరా "కొన్నిశతాబ్దాలనుంచి గావించిన ప్రయత్నాలు ఫలించినవి. విజయంపొందాము" అని అని అన్నమాటలకర్థం ఏమిటి?

డివేలరా బ్రిటిష్ ప్రభుత్వంపైన ఒకసారి ధ్వజం ఎత్తలేదు. నెమ్మదిగా బ్రిటిష్ వృద్ధసింహాన్నితోక మెలిపెడుతూ కోరలు ఊడగొడుతూ ఈ స్వాతంత్ర్యం సంపాదించాడు. మొదట గవర్నర్ జనరల్ పదవినే రద్దుపరచాడు. కొత్తశాసనంలో చక్రవర్తిగారి నామమే రద్దుచేశాడు. చివరకు 'రాజభక్తి ప్రమాణం' ఎగరగొట్టాడు. ఈ నాడు సంపూర్ణస్వాతంత్ర్యం అంటున్నాడు. ఈ విధంగా ఒక మెట్టు తర్వాత మెట్టు ఎక్కుతూ వచ్చాడు డివేలరా.

ఈనూతనశాసనానికి కూడ విముఖులు లేక పోలేదు. సీన్‌ఫిన్ ఉద్యమ నాయకులు ఒక 'నల్లజండా' చూపించారు. కార్మికనాయకులు గల్లంతులు చేయక పోయినా ఉత్సవాలలో పాల్గొనలేదు. కారణం? ఈ నూతనశాసనంవల్ల ఐర్లండు ఒకడుగు ముందుకు వేయడం మంచిదికాదనా? కాదు. డివేలరా మందగమనం వహిస్తున్నాడని.

అసంతృప్తి చెందినవాళ్ళలో మిస్ క్లార్కీ ఒకావిడ. ఈమెభర్త 1916 లో ఐరిష్ స్వాతంత్ర్యోద్యమంలో ఉరితీయబడ్డాడు. ఆమె తమ 'ఫిన్నాఫైల్' పార్టీ ఆశయ మయిన ప్రజాస్వామ్యం నాయకులు వెనక్కినెట్టారని, శాసన సంస్కరణలలోపడి కొట్టుకొంటున్నారని గోలచేసింది. పైగా 'ప్రభుత్వం డొమనియన్‌గా ఉండటమేక్షేమమని తలచింద'ని ఆక్షేపించింది. డి వే ల రా ను సామ్రాజ్యంతో డొమినియనుగా గాని, భాగంగా గాని ఏమాత్రం ఉంచకుండా పోరాడాలి అని కోరింది.

డివేలరా 'అదెంతపని, ఉత్తరదక్షిణాలన్నీ కలపడానికి ప్రయత్నిద్దాం. అప్పుడు 24 గంటలలో రిపబ్లిక్ అని పిలుచుకోవచ్చు' అంటూ చల్లగా సమాధానం చెప్పాడు. అంటే ఇప్పటికి ప్రజాస్వామం సున్న అన్నమాట. ఆలస్టర్ ఇప్పటి 'ఐర్' కలవాలి. దానితర్వాత ప్రజాస్వామికం. ఇది తీవ్రవాదులకు అసంతృప్తికల్గించడంలో ఆశ్చర్యంలేదు.

ఇక కార్మిక నాయకులు మౌనముద్రకు కారణం ఏమిటి? ఇది విశదీకరించడానికి పూర్వచరిత్రకొంచెం పరిశీలించాలి.

★ ఐర్లండులో ప్రజాస్వామికమా ?

★ ఫేసిస్టు రుమేనియా

ఐర్లండు అంటే మనదేశంలో చాలామందికి ఆదర్శం. ముఖ్యంగా డొమినియన్ స్టేటుసువాలాలకు, తర్వాత 1930 లో గాంధిజీ ఉద్యమం పడిపోవడం చేత విరక్తి చెందిన ఆవేశపూరితులైన యువకులకు. వీరిదృష్టిలో ఐర్లండలో సిన్‌ఫిన్ ఉద్యమంలాగా, వ్యక్తిగతదౌర్జన్యం సలిపి స్వరాజ్యం తేవాలని. మార్కిస్టు దృక్పథంకి ప్రజాసామాన్య ఉద్యమం యొక్క దృష్టి లేనన్నాళ్లూ, ఈమోజు చాలామందిని ఏడ్పించింది. కాని శాస్త్రీయ దృక్పథం ఏర్పడంతో క్రమక్రమంగా తగ్గిపోయినది.

అయితే ఈసిన్‌ఫిన్ ఉద్యమంవల్ల ఐర్లండు కొంతవరకు విజయమొందింది. కాని ప్రజాసామాన్యాన్ని నట్టేట గల్పింది. ఐర్లండు ఎక్కువగా వ్యావసాయక దేశం. ఐర్లండు చరిత్ర చదువుతుంటే భూస్వాముల దౌర్జన్యానికి ఉరులు, కాల్పులు మరణశిక్షలు పొందిన రైతునాయకులు ఎందరో గోచరిస్తారు. సిన్‌ఫిన్ ఉద్యమం రాగానే ప్రజలుకూడ ఒక్కసారి ఆశతో వారిలో చేరారు. తాము భూస్వాములతో భూమికోసం పోరాడ నిశ్చయించారు. కాని సిన్‌ఫిన్ ఉద్యమం ఒకదశకు వచ్చేసరికి వారిని వెనక్కినెట్టి సామ్రాజ్య వాదంతో సహకారం చేశారు. ఆనాటితో దిక్కులేని బీదరైతుల విప్లవాగ్నిచల్లారింది. డివేలరాగాని మరొక నాయకుడుగాని వారి క్షుద్బాధను తీర్చలేకపోయారు. భూములు పోయాయి. భూములు పోయి కార్మికులైపోయారు ఆనాటిరైతులు. ఈకార్మిక కర్షక ఉద్యమాన్ని నడుపుతున్నవారు, తమ పలుకుబడి అధికంగా లేకపోయినా, డివేలరాయొక్క నూతనశాసనం యెడల, అతని మందగమనంయెడల అసమ్మతి చూపడానికి ఉత్సవాలలో పాల్గొనలేదు, మరేం చేస్తారు ఇంతకన్నా....

ఫేసిస్టు రుమేనియా

రుమేనియాకూడ ఫేసిస్టురాజ్యంగ మారినది. పూర్వపు ఎన్నికలు, పార్లమెంటు ఒక్క పెట్టునతుడుచుక పోయినయి, అన్ని ఫేసిస్టు చరిత్రలలోవలెనే ఇక ఒకఘోర దారుణహత్యాకాండ ప్రారంభం కాక తప్పదు. అప్పుడే పత్రికలను అణచినారు. యూదులు భయపడి పరుగెత్తుతున్నారు. తలదాచుకొనుటకు వస్తున్న యూదులను మా దేశంలోకి వద్దు అంటూ బల్గేరియా నిషేధించింది.

ఈనాడు ఏదిజరిగినా శాంతి పేరిటే జరుగుతున్నది. శాంతి' కోసం జకోస్లొకేవియా రుమేనియాలు సంప్రదించుకొన్నాయి, శాంతికోసం రుమేవియా ప్రధాని 'గోగా' బ్రిటన్ స్నేహం ఎప్పటివలెనే అర్థించుతున్నాడు, శాంతికి భంగంలేనంతవరకు మేమేమి తొందరపడమని రష్యావిదేశమంత్రి లిట్వినాఫ్ సెలవిచ్చుచున్నాడు. ఈ రుమేనియాకోరె శాంతికి ఇటలీ అప్పుడే హర్షధ్వానాలు సల్పింది. ఈ ఫేసిస్టు రాజ్యాలలో శాంతియా?

యూదులనే పేరిట కమ్యూనిస్టుల్ని అణచుతారు. జాతిఅనే పేరిట ట్రేడ్ యూనియన్ ఉద్యమం నాశనం చేస్తారు. ఆర్యనాగరికత అంటూ స్త్రీలను వంటయింటి దాసీలను చేస్తారు. వలసరాజ్యాలకోసరం స్త్రీలను పిల్లల్ని పాపల్ని స్పెయిన్‌లోవలె, చైనాలోవలె దారుణహత్యలు చేస్తారు.

ఫేసిస్టు హంతకుల గుంపులో మరొకరు చేరారు. ప్రజాస్వామ్య శత్రువులలో ఒకరుప్రబలారు. యుద్ధం కోసం తహతహలాడే వారొకరు హెచ్చారు, శాంతి ప్రియులపై ఒక కసాయివాడు హెచ్చాడు. శాంతియట! ఇంకెక్కడి శాంతి? శాంతికి ఒక్కటే మార్గం. ప్రజాస్వామ్యం— నిజమైన ప్రజాస్వామ్యం—ప్రపంచమంతా కార్మిక కర్షకరాజ్యం.

నవశక్తి

5—1—38 బుధవారం.

కాంగ్రెసు యెన్నికలు

కాంగ్రెసు ప్రతినిధుల యెన్నికల కలవరము ప్రజాహృదయాన్ని కావలసినంత కలచివైచింది. మ్యునిసిపల్, జిల్లాబోర్డు యెన్నికలలోవలె మోటార్లు, బస్సులు అంతసాధారణం కాకపోయినను అన్నిచోట్ల హెచ్చుమంది వోటర్లు వచ్చి తమ వోటు అధికారమును వినియోగించారు. కొన్నిచోట్ల కొట్లాటలు కూడ ప్రబలినాయి. పోలింగు ఆఫీసర్లను కొట్టడంకూడా జరిగింది కొన్నిస్థలాలలో. వోట్లపెట్టెలెత్తుకుపోయారు మరి కొన్నిచోట్ల. కులతత్వము, జాతిద్వేషాలు ప్రజ్వలించాయి కొన్ని ప్రదేశాలలో. అనేక కుట్రలు, రహస్యప్రచారము కూడ జరిగినాయి. కొన్నిచోట్ల లంచగొండితనంకూడా ప్రబలింది. "వాడు సోషలిస్టురా" "వీడు గాంధి విరోధిరా"యనుప్రచారం విచ్చలవిడిగా సాగింది. "కాంగ్రెసు మంత్రివర్గాలను కంగారుపెడుతూ వారి కనుకూలము ఆటంకాలను కల్పిస్తున్నారు సోషలిస్టులు" అని కొంత రహస్య ప్రచారం కూడా జరిగింది. కరపత్రాలు, సభలుకూడా వెల్లివిరిశాయి. కొన్నిచోట్ల బహిరంగవేదికలపై రెండు పక్షాలకు సంబంధించి అభ్యర్థులు, వారి మిత్రులు తమ తమ సిద్ధాంతములను వెల్లడిస్తూకూడా ప్రచారం చేశారు. బొంబాయిలో కొందరు అభ్యర్థులు బహిరంగముగా తామే అసలైన కాంగ్రెసువాదులమనిన్ని, సోషలిస్టులు కాంగ్రెసును భగ్నముచేయువారనిన్ని కరపత్రాన్ని ప్రకటించి ప్రచారంచేశారు. శ్రీ మొనలికంటి తిరుమలరావు యం. యల్. ఏ (ఢిల్లీ) గారు నిండుసభలలో ఉపన్యసిస్తూ, సామ్యవాదకక్షయొక్క నాయకత్వం వర్తమాన కాలంలో చాల ప్రమాదకరమని సెలవిచ్చినారు. ముందుకు దేశాన్ని తీసుకుపోయేపార్టీని బలపరచడంవల్లనే కాంగ్రెసు మహాసంస్థ బలపడుతుందని స్వాతంత్ర్యపోరాటం సాగిపోతుందని అదే వేదికపై సామ్యవాదులు వాదించారు. నేరుగా ఈ సిద్ధాంతంపై జరిగిన యెన్నికలో సోషలిస్టు అభ్యర్థులగు కంభంపాటి సత్యనారాయణగారి ఖండవిజయం కల్గింది. బీహారులో రైతుసంఘాలపైనను, సంఘాలలో పనిచేసే అతివాద కాంగ్రెసు వాదులమీదను దాడి సరిగ్గా యీ యెన్నికల సమయమునందే ప్రారంభింపబడుట గమనింపవలసిన సంగతి. 'మహానాయకులు' కొందరు కాంగ్రెసులో నుంచి అతివాదవర్గ మాలిన్యాన్ని త్రోసివేసి 'శుద్ధి' చేయాలని సూచించారు. ఈ 'శుద్ధి' ఉద్యమం అన్ని రాష్ట్రాలలోను అతిచురుకుగా నడుస్తోంది.

ఆంధ్రరాష్ట్రంలోకూడా యీహడావిడి హెచ్చుగానే ఉంది. కృష్ణాజిల్లాలు రెంటిలో రణరంగం యేర్పడింది. అతివాద మితవాద శక్తులకు సంఘర్షణ అచ్చట అమితంగా సాగింది. రాయి సోషలిస్టు రావిడి పశ్చిమగోదావరిలో జోరైంది. రాయిస్టులకు పరాజయం కల్గింది. రెండు సిద్ధాంతాలపై పోరాటం జరుగుటలో యేమి తప్పులేదు. ఇద్దరు ప్రాణసఖులు ప్రత్యర్థులై సిద్ధాంతములపై పోట్లాడుకోవచ్చును. అంతేకాని కుట్రలు, రహస్య ప్రచారములు, అపనిందలు, అధికార దుర్వినియోగాలు అధమాధముల మధ్య వాడుకలోనికి రావలసిన యీ దుర్మార్గాలు కాంగ్రెసు యెన్నికలలోనికి ప్రవేశించుట నిజముగా దౌర్భాగ్య మనకతప్పదు. పాడలేక మద్దెల ఓటిదన్నట్లు సర్వస్వమును త్యజించి కాంగ్రెసుసేవ, దేశసేవ చేయుచున్న ప్రజాసేవకులను కాంగ్రెసుకు శత్రువులు, దౌర్జన్య ప్రేరేపకులు అని ప్రచారము చేయుట మాత్రము క్షంతవ్యము కాదు.

పశ్చిమ కృష్ణా జిల్లాయెన్నికలలో అకారణముగా అనవసరమైన జోక్యమును కల్గించుకొని అతివాదులను అణగద్రొక్కుటకు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్యగారవలంబించిన చర్యలను ప్రతి ప్రాజ్ఞుడును గర్హించక తప్పదు. పశ్చిమకృష్ణాలో పోటీలేకుండా యెన్నుకోబడిన 21 మందిని బ్రహ్మయ్యగారొక్క కలంపోటుతో సున్నచుట్టి అన్ని యెన్నికలను రద్దుచేసి తిరిగి యెన్నికలు పెట్టాలను ఆర్డరును అధ్యక్షులగు పట్టాభిగారు త్రోసిపుచ్చి వారియెన్నికను అంగీకరింపవలసి వచ్చిదంటే బ్రహ్మయ్యగారి చర్యలెంత తలకు మించిపోయియున్నవో బోధపడుతోంది. "ఉత్తరవిశాఖపట్నం, తూర్పు పశ్చిమ కృష్ణాలలో వచ్చిన అపీళ్ళు తీసికోబడ కూడదని" హిందూపురంలో రాష్ట్ర కాంగ్రెసువర్కింగ్ కమిటీవారు తీర్మానించిన పిమ్మట ఆతీర్మానమును బుట్టదాఖలుచేసి కమిటీ కార్యదర్శియే, కంచెయే చేనుమేసినట్లు, నిరంకుశముగా ప్రవర్తించుట గర్హ్యణీయమని చెప్ప సాహసిస్తున్నాము.

★ వ్యాఖ్యలు ★

అపనిందలు

తూర్పుకృష్ణాలో సోషలిస్టుల అభ్యర్థిత్వమే నిరాకరించి పోటీచేయుట కవకాశమే లేకుండ చేసినవిమ్మట, "సోషలిస్టు మిత్రులే జమీందారుల సాహాయ్యమును బడయుట చిత్రములలో కెల్ల చిత్రము" అని కృష్ణా పత్రికవంటి బాధ్యతగల పత్రిక వ్రాయుటతో అపనిందల వేయుటకు గూడ జంకని సాహసమెట్లు "సత్యాంవద వాలాల" కబ్బుచున్నదో తెలియపరచుచున్నది. "ఈచిత్రములలో కెల్ల చిత్రము" ఎక్కడజరిగినదో చూపించమని కృష్ణాపత్రికను నేము సవాలుచేయుచున్నాము.

గోరుచుట్టుపై రోకటిపోటు

చేతిమగ్గాలమీద పనిచేసి వస్త్రములను అమ్ముకొనేవారికి ఉచితముగా నైనప్పటికీ లైసెన్సులు ఉండరాదని, దాని మూలంగా వారికి అనేక ఇబ్బందులు కల్గుతాయని ఆక్రోశిస్తూ ఉన్నప్పుడు, వారికి ఉచితంగా లైసెన్సులివ్వడము అనేది కేవలం బూటకంగా పరిణమించింది. నెల్లూరుజిల్లా కలెక్టరు ఒక జి. ఓ. ను (ఆర్డరును) ప్రకటించారు. లైసెన్సు కావాలని అర్జీ పెట్టుకొనే ప్రతివ్యక్తీ 0-12-0 స్టాంపు అర్జీమీద కరిపిస్తేనే లైసెన్సులు ఇవ్వబడునని, ఈవరకు లైసెన్సులు పొందినవారు కూడ వెంటనే ఖజానాలో ఈ పండ్రెండుఅణాలు చెల్లించాలనీ హుకుం. కాంగ్రెసుమంత్రివర్గము వెంటనే ఈవిషయమై జోక్యముకలిగించుకోవాలి. చిన్నచిన్న కాణదారులకున్ను ఊరూరు తిరిగి బట్టలనమ్ముకొనేవారికినీ, లైసెన్సులు లేకుండునట్లును, ఎవ్వరికికూడ స్టాంపు ఫీజులేకుండునట్లును హుకుములు జారీచేయుంచాలి.

చైనా డే

★ జనవరి 9 ★

సామ్రాజ్య

యుద్ధాలు నశించుగాక!

"ఋణనివారణవారము"

—జమీందారీ రైతురక్షణవాసరము—

జరపండి

వాసుదేవరావుగారి హెచ్చరిక

★ జనవరి 12_24 ఋణ నివారణ వారము

★ జనవరి 18 జమీందారీ రైతుల కోర్కెల వాసరము

రైతుసోదరులారా!

ఋణనివారణ చట్టం సెలక్టు కమిటీమార్పులతో బయట పడ్డది. ఇది కరసంచి మనం తలచినట్లుగానే ఋణదాతల ఒత్తిడిఫలితంగా బిల్లు మరింత అధ్వాన్నంగా తయారయింది. ఇంతకన్న మొదటి డ్రాఫ్టుబిల్లుయే నయమనిపిస్తోంది. సెలక్టుకమిటీ ఋణదాతలు తెచ్చిన అభ్యంతరాల్ని సర్దుటకే ప్రయత్నించినట్లు కన్పిస్తోంది గాని అసంఖ్యాక వ్యవసాయదార్లు చూపించిన లోపాలను, సూచించిన సవరణలు వేటిని ఆలోచించినట్లే కన్పించదు. ఋణదాతలు, ఋణస్థులకూడా చూపినట్లు బిల్లులో ఋణముల తీరుమానమునకున్ను, ముందు జగవతికిన్ని ఏర్పాట్లుచేయక పోవుటయన్న లోపాన్నిగూర్చి సెలక్టుకమిటీ ఆలోచించనే లేదన్నట్లు కన్పిస్తోంది. వడ్డీవిషయంలో మొదటి డ్రాఫ్టుబిల్లు 2వ పరతు ప్రకారము 1937 అక్టోబరుకు పూర్వమున్న వడ్డీనంతను రద్దుచేస్తే సెలక్టుకమిటీ మార్పు ప్రకారం 1932 నుండియు వడ్డీచెల్లించవలసి వచ్చుట బహు అన్యాయము. శిస్తుబకాయీలను చెల్లించు విషయములోకూడా డ్రాఫ్టుబిల్లు రెండుఫసలీలశిస్తులను 16 మాసములలోగా చెల్లించుటకు వ్యవధినీయగా సెలక్టు కమిటీ ఈఫసలీశిస్తులను ఈసంవత్సరమే ఇచ్చితీరవలెనని తీర్మానించుట అత్యధికశిస్తు భారాలతో కృంగిపోవు జమీందారీరైతులకు ఘోరఅన్యాయము చేయుటేగాక జమీందారులకు శిస్తులు క్రమంగా చెల్లుటకొక మార్గమును చూపినదైనది. మొత్తంమీద సెలక్టుకమిటీలో తయారైనబిల్లు డ్రాఫ్టుబిల్లు ప్రధానసూత్రములకు ఉద్దేశమునకు చాలా సంకుచితార్థము నిచ్చి జీవమునంతనూ చంపివేసినదని చెప్పకతప్పదు. రైతుఋణనివారణకు తోడ్పడుటకుగాక, వ్యవసాయవృత్తి వ్యవసాయేతరుల చేతులలో పడకుండ రక్షించుటగాక, ఋణదాతల ఋణపెట్టుబడు లెట్లువసూలగునో మార్గములు ఈ సెలక్టుకమిటీ చూపించి నట్లగుపడుచున్నది.

కాబట్టి సోదరులారా! మన అజాగ్రత్తను, అజ్ఞానాన్ని అవకాశంగా తీసికొని ఋణదాతలు తమ ఒత్తిడిచే బిల్లు స్వభావాన్నే పూర్తిగా మార్చేసారు. దాన్ని నివారించుటకు ఇంతవరకు మనం తగినంతగా ఆందోళన చేయలేకపోయాము. కాని ఇప్పటికైననూ సెలక్టుకమిటీయొక్క పక్షపాతధోరణిని అరికట్టి బిల్లును రైతులకు శ్రేయోదాయకముగా మార్చునట్లు చేయుటకు అవకాశములున్నాయి. సెలక్టుకమిటీబిల్లును కాంగ్రెసుపార్టీవారు చర్చించెదరు. తర్వాత నిండుశాసనసభలో చర్చింపబడును. ఈరెండు అవకాశాలను మనం పూర్తిగా వినియోగించుకోవాలి. మన కోర్కెల ప్రకారం బిల్లును సవరించునట్లుగా మన శాసనసభా ప్రతినిధులను నిర్బంధించాలి. ఇదివరలో మన అధ్యక్షులు విజ్ఞప్తి చేసినట్లు ప్రతిగ్రామగ్రామాన సభలుజరిపి, రాష్ట్ర రైతుసంఘం సూచించిన తీర్మానమును ఆమోదించి ప్రధానామాత్యులకును, జిల్లా రైతుసంఘములకును, శాసనసభ్యులకును తెలియపర్చాలి. నియోజకవర్గసభలుజరిపి శాసనసభ్యులను ఆహ్వానించి మనకోర్కెలను వెల్లడించాలి. ప్రభుత్వోద్యోగులకుకూడా తెలియపర్చాలి. ఇందులకై ఈనెల 17 వ తేదీనుండి 24 వ తేదీవరకును ఋణనివారణ వారంగాఎంచి, ప్రతిగ్రామమునుండియు ఏదో ఒక దినమున రైతుపెళ్ళములను బయలుదేరదీసి తమతాలూకా లేక జిల్లా అధికారుల వద్దకు పోయి కోర్కెలను వెల్లడించు తీర్మానములను అందీయవలసినదిగా అఖిలభారత రైతుసంఘాధ్యక్షుడగు ఆచార్య రంగాగారును, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాధ్యక్షుడగు కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారును హెచ్చరించియున్నారు. కాబట్టివారువచ్చు విషయమును ఆయా అధికారులకు ముందుగా తెలియబర్చి స్థలకాలములను నిర్ణయించుకొని ఆదినమునకు రైతులందరును తండోపతండములుగ బయలుదేరి, బారులు తీర్చి ప్రభుత్వోద్యోగుల కడకు బోయి తాము బిల్లులో కోరు మార్పులను తీర్మానమును మహాజరుపూర్వకంగా తెలియజేయాలి. ఈ వారము బహుజయప్రదముగ జర్పి ఆందోళనను శాసనసభ, మంత్రులు, ప్రభుత్వము గుర్తించునట్లుగా తీవ్రముగా జేయు బాధ్యత రైతుసేవకులు, నాయకులు అందరిపైననూ ఉన్నది.

ఇదేవిధంగా జమీందారీరైతుల విషయములో కూడా ఆందోళనను కొనసాగించవలసి యున్నది. ప్రభుత్వజమీందారీ విచారణ సంఘంవారు ఈనెల ది 7 నుండి 13 వ తేదీవరకు విశాఖపట్నంలోను ది 16 నుండి 22 వరకు రాజమండ్రిలోను విచారణను జరిపెదరు. వారు ఇదివరలో జారీచేసిన ప్రశ్నావళికి అనేక గ్రామాలనుండియు, జిల్లారాష్ట్ర రైతుసంఘ పక్షములను జవాబులు పంపియున్నాము. రాష్ట్ర రైతుసంఘము నియమించిన ఆచార్య రంగా, నెల్లూరి వెంకట్రామానాయుడు, కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగార్లు కలిసిన ఉపసంఘము తయారుచేసిన జవాబులను కొద్దిరోజులలోనే ప్రకటించగలము. ఆంధ్రరాష్ట్రమందలి రైతుసోదరులందరునూ ఈజవాబులను బలపర్చుచు ఈనెల 18 వ తేదీన ప్రతిగ్రామమున సభలుజరిపి ఆతీర్మానములను విచారణకమిటీ వారికిని జిల్లారైతు సంఘములకును పంపగోర్తాను. ఆనాడే రాజమండ్రిలో నుండు ప్రభుత్వవిచారణ సంఘం వద్దకు దేశమంతటి నుండి బ్రహ్మాండమైన జమీందారీ రైతుల ప్రదర్శనమును తీసుకొనిపోవలెను. ఇందులకగు ఏర్పాట్లన్నియు రాష్ట్రరైతుసంఘ సంయుక్తకార్యదర్శియగు కొరపాటి పట్టాభిరామయ్యగారు చేయుచున్నారు. గాన గ్రామగ్రామమున ఈనెల 18 వ తేదీన సభలు చేసి రాష్ట్రరైతుసంఘంవారు తయారుచేసిన జవాబులకు బలపర్చుచు, తీర్మానములను విచారణ సంఘమునకును, జిల్లారైతు సంఘములకును, శాసనసభ్యులకును పంపవలసిన దనియు రావలసినంతమంది 18 వ తేదీ రాజమండ్రి రైతుప్రదర్శనమునకు రావలసినదనియు హెచ్చరించుచున్నాను.

ఇట్లు

బెజవాడ 2—1—38

చలసాని వాసుదేవరావు,
ప్రధాన కార్యదర్శి
ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.

రైల్వే కార్మికుల మీటింగు

నిన్నటిరోజున పగలు 2 గంటలకు రైలుస్టేషను వద్ద కామ్రేడ్ అశ్యాగారి సుబ్బారాయుడుగారి అధ్యక్షతను రైల్వేకార్మికుల సభజరిగినది. యీ దిగువతీర్మానములు ఆమోదించబడినవి.

1. యీ సభవారు కైకలూరు సెక్షను కార్మికులు, అధికారులకు భయపడుచున్న సందర్భమును గూర్చి విచారించుచు, కార్మికుల కష్టసుఖములు తెలియ చెప్పుకొను మీటింగులకు హాజరయి ధైర్యముగా నుండి యూనియనును బలపర్చవలసినదిగా హెచ్చరించుచున్నారు.

2. రైల్వే ఎంప్లాయిస్ సంఘము తరఫున భీమవరంలో ఒకకార్య నిర్వాహక వర్గము ఏర్పాటు చేసుకొనుటకు 9_1 38 తేదీని మధ్యాహ్నం 2 గంటలకు భీమవరం రైలుస్టేషనువద్ద జరుపుటకు తీర్మానించడమైనది. కైకలూరు, భీమవరం సెక్షనులు యింకు చేయును.

భీమవరం
27—12—37 (స్వకీయవిలేఖరి.)

చేమగ్గ పారిశ్రామికులకు హెచ్చరిక.

26 వ తేదీ వెలువడిన ఫోర్టుసెంట్ జార్జిగజెట్‌లో మద్రాసు ప్రభుత్వం యీ ప్రకటన గావించింది.

"జిల్లా అధికారులందరికి చేతిమగ్గాలపై పనిచేసి వస్త్రముల అమ్ముకొనువారికి లైసెన్సునిచ్చు కాలపరిమితి హెచ్చుచేయబడాలని ఆర్డర్లు పంపబడినవి." కాన వెంటనే వస్త్రములు నేసి అమ్ముకొనే అమ్ముకొను వారు పిటీషను పెట్టి ఉచితంగా లైసెన్సులు పొందవచ్చును. మిల్లుబట్టలు వ్యాపారస్తులు వారి అంతరువునుబట్టి నిర్ణయింపబడిన 5 లేక 2 రూపాయలు చెల్లించి లైసెన్సు పొందవచ్చును. ఎట్టిపెనాల్టీ చెల్లించనక్కరలేదు.

ఆం. రా. యువజనసంఘం.

జనవరి 13 వ తేదీ 2 గంటలకు బెజవాడలో రైతుసంఘ ఆఫీసులో రాష్ట్రయువజన సంఘకార్యనిర్వాహకవర్గ సమావేశము జరుగును.

చండ్ర రాజేశ్వరరావు
సహాయకార్యదర్శి.

పందల పాకమిల్లులు

షుమారు వారంరోజులక్రితం తూర్పుగోదావరిజిల్లా కలెక్టరుగారు తెల్లవారుఝామున 5 గం॥లకు పందలపాకలో గల రామచంద్ర స్పిన్నింగు మిల్లువద్దకు వచ్చిరి. అప్పటికీ మిల్లు తిరుగుచుండెను. కలెక్టరుగారిని చూచి మిల్లుమేనేజరుగారు మిల్లుకూలీలను అటూ ఇటూ పంపుటకు ప్రయత్నములు చేసిరి. కాని లాభము లేకపోయెను. కలెక్టరుగారికి మిల్లు విషయమై అనేక రిపోర్టులు వచ్చెనని(?) తమకు ఆరిపోర్టు సంగతులు నిజమో అబద్ధమో చూచుటకు వచ్చితిననిచెప్పి మిల్లు ఎక్కువసేపు తిరుగుట నోటు చేసుకొని వెళ్ళిరి. కలెక్టరుగారు ఇటీవల సదరు మిల్లులో మార్పింపబడిన 4 కూలీల ఇండ్లకు స్వయముగా వెళ్ళి వారల కష్టసుఖములు మాట్లాడిరి. కూలీలనుగల ఇతర ఇబ్బందులు త్వరలోనే పరిష్కారము కాగలవని అందరు ఆశించుచున్నారు. కలెక్టరుగారు వచ్చిన నాటి(?) నుంచి పందలపాకలో గల రెండుమిల్లులు సరిగా టైము ప్రకారము తిరుగుచున్నవి.

కాటుమూరి నరసింహారావు.

తూర్పుకృష్ణాలో అధికార దుర్వినియోగం

ఈపూర్వ కాంగ్రెస్ ప్రతినిధుల ఎన్నికలు జరిపించుటకుగాను కృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షులగు ఆత్మూరి నాగేశ్వరరావుగారు ఎన్నికోద్యోగిగా నియమింపబడిరి. యీ జిల్లాకు 22 రిని ప్రతినిధులను పంపుకొనుటకు అర్హత గలదు. ఏవిధముగనైన యీ జిల్లాలో కాంగ్రెస్ సోషలిస్టులను తావులేకుండ చేయుటకు అనేక ఉపాయములు, తంత్రములు, కుయుక్తులు చేయబడినవి. మెజారిటీపార్టీవారు తమ చాకచక్యములు ఉపయోగించి నియోజకవర్గములు తయారుచేశిరి. ఈనియోజకవర్గములు తయారుచేయుటలో ఒక తాలూకానున్న గ్రామములను ఇంకొక తాలూకాలో చేర్చడం, కాంగ్రెస్ సోషలిస్టులకు మెజారిటీ ఓటర్లుగల గ్రామములోనున్న ఓటర్లసంఖ్య సగము తీసి యింకో తాలూకాలోనున్న గ్రామములో చేర్చడం మొదలైనవి గమనించదగినవి. ఇక పోలింగ్ స్టేషనులు ఏర్పాటుచేయుడములో వీరియొక్క చాకచక్యము గమనించదగినది. ఒక గ్రామములో సుమారు 300 మంది ఓటర్లు వుంటే ఆ గ్రామమును పోలింగుస్టేషనుగా ఏర్పరచక ఎక్కడనో మారుమూల నున్నటువంటి ఓటర్లు తక్కువగానుండిన గ్రామమును పోలింగుసెంటరుగా జేయడము చాల ఆశ్చర్యమును చదువరులకు కలిగించకపోదు. వీరియొక్క ముఖ్యోద్దేశ్యము కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ వారిని యీ జిల్లానుండి ఎన్నుకొనకుండుటయే! దానికిగాను ఇన్ని మారాపాటులు చేయవలసివచ్చినది. ఇక నామినేషన్లు సంగతి విచారింతము. యీ 22 ప్రతినిధుల స్థానములకు కాంగ్రెస్ సోషలిస్టులు కాంగ్రెస్ రైట్ వింగువారితో పోటీ సల్పుటకుగాను ప్రతిచోటను అభ్యర్థులను నిలబెట్టిరి. గాని ఎలక్షను ఆఫీసరుగారు 13 మంది సోషలిస్టు ఇతర లెఫ్టిస్టుపార్టీకి చెందిన అభ్యర్థుల దరఖాస్తులను వారు నిరంతరము ఖద్దరు కట్టరనే నెపముతో నిరాకరించిరి.

వారలకు చెప్పుకొనుటకు ఎట్టి అవకాశము యిచ్చియుండలేదు. వారలమీద పిటిషను పెట్టినవారి పేర్లను చెప్పమన్నప్పుడును, ఆ పిటిషనులోని సంగతులు చదువుమని అడిగినప్పుడును ఎన్నికోద్యోగిగారు నిరాకరించుట వారియొక్క నిరంకుశత్వము తెలుపుచున్నది. ఇక పోలింగు ఆఫీసర్ల నియామకమునుగురించి చూతము. బందరుపట్టణములో చూస్తే మెజారిటీపార్టీ పక్షమున చెందిన వారినిన్నీ, యీ పట్టణమున కున్నటువంటి రెండు స్థానములకు మొదట అభ్యర్థిగా నిలచి పిదప ఉపసంహరించుకొనినవారిని ఏర్పాటు చేశిరి. ఇక ఇతర పోలింగుస్టేషనులకు ఆంధ్ర రాష్ట్రీయకాంగ్రెస్ సంఘ ప్రసిడెంటుగారైన డాక్టరు పట్టాభిసీతారామయ్యగారి చేతికిందనున్నటువంటి హిందుస్థాన్ మ్యూచుయల్ కంపెనీలో పనిచేయుచున్న గుమస్తాలను, పోలింగు ఆఫీసర్లుగా నియమించడము కాంగ్రెస్ సోషలిష్టు పార్టీవారికి ఎంత న్యాయము కలుగుతుందో చదువరులే ఊహింతురుగాక. ఇందుకు ఉదాహరణము. తలగటూరు పోలింగుస్టేషను తీసుకొందాము. యీ తలగటూరు పోలింగుస్టేషను నాలుగవ నియోజకవర్గమునకు చెందినది. యీ నాలుగవ నియోజకవర్గమునకు కాంగ్రెస్ తీవ్రవాదుల తరఫున కామినేని వెంకటప్పయ్యగారు అభ్యర్థిగా నిలచిరి. యీ పోలింగుస్టేషనుకు అఖిల భారత చర్ఖాసంఘములో పనిచేయుచున్నటువంటి నిఖానుపూడి ప్రకాశరావుగారిని పోలింగుఆఫీసరుగా నియమించిరి. వెంకటప్పయ్యగారి తరఫున కోనేరు రత్తయ్యగారిని ఏజంటుగా పంపిరి. ఆయన వుదయం 7 ఘంటలు లగాయితు వున్నారు. బ్యాలెట్టుబాక్సు పోలింగుఆఫీసరుగారి ఎదుట పెట్టకుండా లోపల గదిలో చాటున పెట్టినారు. ఓటర్లు అంతా రాకుండా ఒక్కొక్కరు రెండు మూడు బ్యాలెట్టు పేపర్లు పెట్టిలో వేసినారు. 10 1/2 ఘంటలకు ఎన్నివోట్లు పోలు అయినవని అక్కడవున్న కొండపల్లి బుచ్చెయ్యగారు పోలింగుఆఫీసరుగారిని అడుగగా 77 ఓట్లు పోలు అయినవని చెప్పినారు. అప్పటికి న్యాయముగ 24 ఓటర్లే వచ్చియుండిరి. అప్పుడుబుచ్చెయ్య స్వరాజ్యపరిపాలన యిట్లా వుంటుందా అని పోలింగుఆఫీసరుగారిని అడిగినప్పుడు ఇదిఅంతా మీ కెందుకండి మీరు వెళ్లి పొండి అనిరి. తరువాత దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు వచ్చి వెంటప్పయ్యగారి ఏజంటును భోజనమునకు రమ్మనమని గ్రామస్తులు చేత పిలిపించి ఆయనరానంటే బయటికి వస్తావా రావా అని జబర్దస్తీ చేయించి భయపెట్టినందువలన తనను కొట్టుతారనే భయముతో తాను యీ విషయము వెంకటప్పయ్యగారితో చెప్పుటకు దాజ వెళ్లిరి ఓటర్లు ఎక్కువమంది రాకుండగనే పోలింగు ఆఫీసరుగారు దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి సలహాతో ముందుగానే బ్యాలట్ పేపర్లమీద నెంబరు యిన్సిల్ వేశి కొన్ని పుస్తకములు వ్యతిరేకపార్టీవారికిచ్చి వారుబయటనుండి వచ్చువోటర్లకు సదరు పేపర్లమీద వ్యతిరేకపు ప్రత్యర్థికి పేరుకెదురుగ మార్కుచేశి ఒక్కొక్కనికి రెండు మూడు పేపర్లుయిచ్చి ఆఫీసరు యిచ్చు బ్యాలెట్టు పేపరుతోపాటు బ్యాలెట్టు పెట్టెలో వేయించిరి. యీ నియోజక వర్గములోనున్న మిగతా పోలింగుస్టేషనులలో 100 కి 60 మంది పోలుచేస్తే యీ తలకటూరు పోలింగుస్టేషనులో 100 కి 99 అయినదని రికార్డుచే చూడమే పైసంగతులు అన్నీ ఋజువగును. యీ పైవిషయములు తెలుపుతూ కామినేని వెంకటప్పయ్యగారు తిరిగి ఎన్నికలు జరిపించవలసినదనియూ విచారణఫలితము తేదీవరకు బ్యాలెట్టుబాక్సును (తలకటూరు) తెరవకుండా వుంచగలందులకున్నూ కృష్ణాజిల్లా ఎన్నికోద్యోగిగారికి వుత్తరువులు యివ్వవలసినదిగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షులవారికి ఒకపిటిషను నిన్నటిరోజున దాఖలుచేసిరి. ఈ పిటిషను మన రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాధ్యక్షులు విచారణసల్పెదరో లేక బుట్టదాఖలు చేసెదరో ముందు చూడవలసియున్నది. ఇదంతా పట్టాభి సీతారామయ్యగారిని తిరిగి రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘమునకు అధ్యక్షులుగను, గొట్టిపాటి బ్రహ్మయ్యగారిని కార్యదర్శులుగను చేయడానికే అని తలంచుతున్నారు.

బందరు
28—12—37 } (స్వకీయ విలేఖరి)

బట్టలవ్యాపారుల కఠిన చర్యలకు అసమ్మతి సభ

బందరుతాలూకా పోలవరంగ్రామమున 27/12/37 తేది సాయంకాలమున సభ గావించియుండిరి. సభకు చేనేత పారిశ్రామికులు, వ్యాపారులు, అభిమానులు వచ్చిరి. సభలో శ్రీయుత పెండెం వెంకట్రాములుగారు (ఆం. రా. చేనేత పారిశ్రామిక సంఘకార్యదర్శి) చేనేత పారిశ్రామికులకు గలుగుచున్న కష్టములు చక్కగ వివరించియుండిరి. చేనేత పారిశ్రామికులకొరకు ప్రభుత్వముచేయుచున్న ప్రోత్సాహము అందు కోఆపరేటివ్ సప్లై సంఘము కార్యవిధానము, బట్టలవ్యాపారులు చేనేత పనివారలకు చెందవలసిన ఆదాయములో చాలా భాగము అపహరించుచు పారిశ్రామికులను అమిత నీచముగ చూచుటకు కారణము పారిశ్రామికులలో పారిశ్రామికసంఘములు ఐకమత్యత లేనికారణమని సలుకీతుల వివరించిరి. అనంతరము ఈక్రింది రెండు తీర్మానములను ఘట్లపీనకోట సుబ్బయ్యగారు ప్రతిపాదింపగా కారుపర్తి నాగేశ్వరరావుగారు బలపరచిన తరువాత సభవారిచే ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

తీర్మానములు

(1) చేనేత వస్త్రవ్యాపారులు వస్త్రనిర్మాతలు నేసిన వస్త్రములయందు గల తప్పులను సక్రమముగా తెలుపకుండా విధించుచున్న తరములులేక జరిమానాలు భరింపజాలకున్నాము. గనుక సదరు వ్యాపారుల వద్ద న్యాయము గలుగజేయు రక్షణ యొసంగ వలసినదిగా చెన్నరాష్ట్రప్రభుత్వమువారి నీసభవారు కోరుచున్నారు.

(2) కునిలీపట్టణకాపురస్తులగు కంతేటి ఆంజనేయులుగారు యిటీవల, పిచ్చుక వీరాస్వామయ్య, ఘట్టకోట నాగుమయ్య, పిచ్చుక వీరకోటయ్య, మునగాల వీరయ్యగార్లు సకాలములో వస్త్రములు నేసి యివ్వలేదను కారణమున ఒక్కొక్కరిమీద షుమారు ఆరు రూపాయల ఖరీదుగల నూలునకు క్రిమినలుచార్జి పెట్టి ఈ నెల 16 వ తేదీన ఒక్కొక్కరికి ఒక్కొక్క నెల శిక్ష వేయించినందులకు ఈ సభవారు అసమ్మతిని తెలుపుచూ, సదరు నిరుపేదల కష్టమును, తొలగించుటకును, యికమీద యిట్టి శిక్షలు ఎవ్వరికిని కలుగకుండునటుల రక్షణ యొసంగవలసినదిగా నీ సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

పోలవరం (ఒక విలేఖరి)

(11 వ పేజీ తరువాయి)

ఇంతలో పట్టాభిగారు వచ్చారు. పరంపరలుగా వస్తూన్న కంప్లెయింట్లను విచారించడానికి. ఆయనకు కూడా భరింపరానివై పోయాయి బ్రహ్మయ్యగారి యెత్తులు. బాపయ్య, అన్నె అంజయ్య, మధుసూదనరావు ప్రభృతులు పోరాడేరు పట్టాభితో. 21 మంది పోటీ లేని యెన్నికను ఆమోదించాడు పట్టాభి. స్వంత జిల్లాలోజరిగిన అఘాయిత్యాలింకా అల్లాగే ఉన్నా, ఉండనిచ్చినా, పశ్చిమకృష్ణాలోనైనా తగురీతిని ప్రవర్తించిన పట్టాభి వందనీయుడు.

కాని మిగిలిపోయిన యెన్నికలకు మాత్రం మళ్ళీ సూరయ్యగారినే ఎలెక్షను ఆఫీసరుగావేసే హుకుం మాత్రం పట్టాభిగారు ఉంచిబ్రహ్మయ్యగార్ని తృప్తిపరచారు. 10వ తేదీని పట్టణప్రాంతాలకు యెన్నికలు జరుగుతాయి. పార్టీభావంగల సూరయ్యగారు ఎలెక్షను ఆఫీసరుగా పనికిరాదని లోగడ వందపుష్వోటర్లు పిటీషను పెట్టినప్పటికి పట్టాభిగారు వీరినేతిరిగియెన్నికోద్యోగిగా ప్రజలపై రుద్దడంమాత్రం బాగులేదు.

పెద్దలకు పెడబుద్ధియా?

పశ్చిమకృష్ణా ఎన్నికల రద్దు

(మా ప్రత్యేక ప్రతినిధి)

[ఈయేడు కాంగ్రెసుయెన్నికల కోలాహలము మ్యునిసిపలు, జిల్లాబోర్డుయెన్నికలను మించిపోయినది. ఎన్నికల తగాదాలు మితిమీరిపోయినవి. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘప్రధాన కార్యదర్శి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి స్టే ఆర్డర్లకు హద్దూపద్దూలేకుండా ఉంది. ఇట్టి నిరంకుశాధికార మెక్కడనుండి వారికి సంక్రమించిందాయని ఆంధ్రమహాజనులు ఆశ్చర్యముగా చూస్తున్నారు. ముఖ్యంగా వారిస్టే ఆర్డర్లకు గురియైనవి పశ్చిమగోదావరి, పశ్చిమకృష్ణాజిల్లాలు రెండున్ను. ఈ రెండు జిల్లాకాంగ్రెసుసంఘాలు అతివాదులచేతులలో ఉన్నాయని అందరకు తెలిసినవిషయమే. తూర్పుకృష్ణా జిల్లాలో జిల్లాకాంగ్రెసుసంఘము అతివాదులచేతిలోలేకపోయినను అచ్చటి సామ్యవాదకక్షి ప్రబలముగా నుండుటచే గుడివాడ తాలూకాలో 1266 మంది కాంగ్రెసుసభ్యులను అక్రమంగా తీసివేయడం, నియోజకవర్గాలు పోలింగుస్టేషన్లు తమపార్టీకి అనుకూలమైనట్లు ఏర్పాటుచేయడం, పందొమ్మండుగిరినామినేషన్లు అన్యాయంగా గొట్టివేయడం, పట్టాభి బ్రహ్మయ్యగార్లే తెరచాటుననుండి యీనాటకమంతా ఆడిస్తున్నారని తూర్పుకృష్ణాజిల్లాలో సర్వత్రఅందరు అనుకోవడం, గుడివాడతాలూకాలోని అక్రమాన్ని గూర్చి ఆలిండియాకాంగ్రెసు సంఘప్రధాన కార్యదర్శియైన ఆచార్యకృపాలినీగారు వ్రాసిన ఉత్తరాన్ని సైతము వ్యక్తిగతమని హిందూపురంలో జరిగిన ఆంధ్రరాష్ట్రకాంగ్రెసుసంఘసభలో అధ్యక్షులైన పట్టాభిగారు రూలింగుఇచ్చి త్రోసివేయడం—యివన్నీ ప్రజలలో మహాత్మగాంధిగారి శిష్యగణమునకు చెందిన పట్టాభిగారు వారి అనుచరులు బ్రహ్మయ్యగార్లపై అసంతృప్తిని కలుగచేసినది. వీటినన్నిటిని తలదన్నే పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘాధ్యక్షులు, జిల్లా ఎలెక్షను ఆఫీసరు అయిన పేట బాపయ్యగారి కిచ్చిన నిరంకుశమైన స్టే ఆర్డర్లు, పశ్చిమకృష్ణాజిల్లాలో, పార్లమెంటరీప్రధాన కార్యదర్శి కాశేశ్వరావుగారి జిల్లాలో, "ఇండియాలో ఎక్కడలేని" అపూర్వ దృశ్యం గోచరించింది. జిల్లాకుగల 29డెలిగేట్ల స్థానాలలోను, 21 స్థానాలకు పోటీలేకుండా పోయింది. 21మంది అతివాదులు అవలీలగా వచ్చేశారు. యెన్నికలలో తిరిగి తానే రాష్ట్రకాంగ్రెసుసంఘాన్ని అరచేత బెట్టుకొనిఆసిద్దామని అదుర్దాపడుతున్న బ్రహ్మయ్యగారికి భయమేసిందికాబోలు. అందుచే అవన్నీ సున్నచుడుతూ ఆఖరిఉత్తర్వు డిసెంబరు 30వ తేదీని జారీచేసి ఆంధ్రలోకాన్ని కలవరపరిచారు. "బ్రహ్మయ్యగారు పదవులకోసం పడుతున్నపాట్లు" అనిన్ని "పట్టాభిబ్రహ్మయ్యగారి దండగాలు" అనిన్ని "బౌద్ధవాఙ్మయ బ్రహ్మయ్యగారిబుద్ధి......" అనిన్ని మొదలగు శీర్షికలక్రింద మా ఆఫీసుకు తుప్పతిప్పలుగా లేఖలువచ్చి పడుతుండడం చేత ప్రత్యేక ప్రతినిధిని పంపి బాధ్యతగా కనుగొని రిపోర్టుచేయుమని నియోగింపగా యీ క్రిందివృత్తాంతమును పంపినారు.]

(సంపాదకుడు)

"ఈరెండు రోజులలోనూ పశ్చిమ కృష్ణాజిల్లా ఎన్నికల వ్యవహారాన్ని గూర్చియే విచారణ చేశాను. ఎలెక్షనులలోని వైపరీత్యముల కంతులేకుండా ఉన్నది. ఈజిల్లాకు సంబంధించి నంతవరకూ కథ ఆదినుండి అంతంవరకు ఉన్నదిఉన్నట్లుగా వ్రాస్తున్నాను. మొట్టమొదట ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గమువారు నవంబరు 15, 16 తేదీలలో మదరాసులో సమావేశమై జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షులను ఆయాజిల్లాలకు ఎలెక్షను ఆఫీసర్లుగాను, ఆయాజిల్లా కాంగ్రెసు కార్యవర్గాలను నియోజకవర్గాలు తయారుచేయుట కధికారులుగాను తీర్మానించినారు. ఆతీర్మానము ప్రకారము పశ్చిమగోదావరి కృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘ కార్యనిర్వాహక వర్గము డిశెంబరు 2, 3 తేదీలలో సమావేశమై ఏకగ్రీవంగా ఒక్కొక్క స్థానాన్ని కొక్కొక్క నియోజకవర్గాన్ని గ్రామప్రాంతములను, పట్టణప్రాంతాలను కూడ నిర్ణయించి ప్రకటించినారు. బెజవాడ పట్టణకాంగ్రెసు సంఘంవారును బెజవాడ పట్టణకాంగ్రెసు ప్రముఖులగు మరుపిళ్ళ చిట్టి, కాకుమాను లక్ష్మయ్య, జొన్నవిత్తుల కుటుంబ సుబ్బారావుగార్లు వగైరా పట్టణప్రాంత నియోజిక వర్గాల విభజన సరిగాలేదని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమునకు అపీలుచేయగా పట్టాభిగారే స్వయంగా విచ్చేసి జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షులును, ఎలెక్షను ఆఫీసరును అగు పేట బాపయ్యగార్ని అపీలుచేసిన వారిని పిలిపించి, రాజీచేశారు. మొత్తముమీద పట్టణ ప్రాంతాన్ని అంతను 5 సీట్లుగల యేక నియోజిక వర్గంగా (Plural constituency) యేర్పాటుచేసి ఎన్నికలు జరిపించవలెనని పట్టాభిగారు సూచించగా ఉభయ వర్గములవారు హృదయ పూర్వకంగా రాజీని అంగికరించినారు. ఈరాజీ ననుసరించి మరొక్కరోజు నామినేషనులకువాయిదాను పొడిగించి డిశెంబరు 12 వ తేదీని నామినేషనులు తీసికొన్నారు. ఇంతటితో తగాదాఅంతయు పరిష్కారమై పోతుందని అనుకొంటుండగా పదిమంది పట్టణమనుష్యులును, ఒక్కరు మాత్రం జిల్లాలోనివారును తిరిగి నియోజిక వర్గాలను ఆక్షేపిస్తూ మళ్ళీ రాష్ట్రసంఘానికి అప్పీలు చేశారు. ఈపదిమంది పట్టణసభ్యులలోనూ అంతకు ముందు పట్టాభిగారి సలహాప్రకారం రాజీని అంగీకరించిన చిట్టి ప్రభృతులుకూడ వుండటం ఆశ్చర్యకరము. ఈఅపీలున్ను యింకా తూర్పు కృష్ణాజిల్లాల నుండి వచ్చిన అపీళ్ళున్ను హిందూపురంలో రాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యవర్గమువారు ఆలోచించి జోక్యం కలుగచేసికొనక నిరాకరించారు. వారి తీర్మానమును క్రింద పొందు పరుస్తున్నాను.

"నియోజక వర్గములను గూర్చి ఉత్తర విశాఖపట్నం, తూర్పుకృష్ణా, పశ్చిమకృష్ణా, గుంటూరు జిల్లాలవారు జిల్లాకాంగ్రెసు కార్యవర్గములచే అక్రమముగా చేయబడినవని తెలిపిన ఆక్షేపణలమీద అపీలు తీసికోకూడదని తీర్మానించు చున్నారు."

దీని ఆంతర్యమును బాగుగా అర్థంచేసుకున్న యెడల బ్రహ్మయ్యగారికి కాదుకదా బ్రహ్మదేవుడికైనా, జిల్లాకాంగ్రెసు కార్యవర్గంవారు చేసిన నియోజకవర్గాలను తరిమి వేయడానికి అధికారంలేదని స్పష్టమౌతుంది. తమకమిటీయేస్పష్టంగా జిల్లా కార్యవర్గాని కట్టి అంతిమ అధికారాన్ని యిచ్చివేసింది. కాబట్టి బ్రహ్మయ్యగారికి స్టే ఆర్డర్లు యిచ్చేఅధికారము ఎక్కడాలేదని వెల్లడవుతోంది. కాని బ్రహ్మయ్యగారి చురుకైనబుద్ధి యింతటితో స్థిమితపడుతుందా! తన కమిటీలో కివ్వని అధికారం పైకమిటీయైన ఆలిండియాకమిటీ యిస్తుందాయని తహ తహ పడ్డారు. విజయవాడ ప్రముఖులు హిందూపురంలో విఫలమనోరథులైనంతమాత్రాన్న నిరుత్సాహులు కాక ఆలిండియా కాంగ్రెసు కార్యదర్శిగారికి అపీలుచేశారు. దానిపై వారు అనవసరమైనచర్య("Necessory action") తీసుకొమ్మని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంవారికి వ్రాశారట. పట్టాభిగారు మైసూరులో తిరుగుతూంటే బ్రహ్మయ్యగారికి బందరులో పట్టపగ్గాలు లేకపోయినాయి. మునిగిపోయేవాడు గడ్డిపోచనైనా ఊతంచేసికుంటాడుగదా! ఆలిండియావారు సూచించిన "అవసరమైనచర్య"ను ఆఖరిబాణంగా ఉపయోగిద్దా మనుకున్నారు. 24—వ తేదీని ఎన్నికలనగా 23—వ తేదీ సాయంత్రానికి తంతికొట్టేరు అన్ని యెన్నికలు ఆపెయ్యాలని. తంతి చేరేటప్పటికి సాయంత్రం పడింది. పోలింగు ఆఫీసర్లు అప్పటికప్పుడే గ్రామాలలోకి వెళ్ళిపోయారు.

అన్నియేర్పాట్లు పూర్తియైపోయాయి. అందుచే ఆపడమెట్లు? పట్టణప్రాంతానికి జరిగే యెన్నికలు 26. వ తేదీని గనుక వాటిని మాత్రం ఎన్నికోద్యోగి బాపయ్యగారు ఆపేసి. ఎంత అక్రమమైన ఉత్తర్వు, అయినా పైఅధికారి యిచ్చారని గౌరవించి ఆపేశారు. 24-వ తేదీని బ్రహ్మయ్యగారు "వోట్లలెక్క" ఆపండి అని మళ్లీ ఒకతంతినిచ్చారు. వోట్లలెక్కనుకూడా ఆపేశారు బాపయ్యగారు. ఈవిధంగా జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షులగు బాపయ్యగారు బ్రహ్మయ్యగారి జబర్దస్తీ స్టే ఆర్డర్లనుకూడా గౌరవించి నిజమైన కాంగ్రెసువాదియొక్క "శిక్షణమును" కనుబరచి నీతిని నిలిపేరు. కాని బ్రహ్మయ్యగారికింకా బాధతీరలేదు. అసిస్టెంటు సెక్రిటరీ చియ్యన్నగార్ని పంపించి విచారణ నాటకాన్ని జరిపించారు. "ఇండియాలో నెక్కడలేని అపూర్వదృశ్యం"—21 మంది అతివాదుల అనాయాస యెన్నిక బ్రహ్మయ్యగారి బుర్రలో నింకా మిగిలియున్నకాస్త వివేకాన్ని కలచి పారేసింది. వేసేదు కడపటిబాంబు. అసలు అన్ని ఎన్నికలురద్దు ఆలిండియావారి ఆర్డర్ని, చియ్యన్నగారి విచారణను అనుసరించి అన్నారు. "ప్రాణమిత్రు"డైన కొల్లిపర సూరయ్యగార్ని ఎలెక్షను ఆఫీసరుగా వేశారు. తిరిగి నియోజక వర్గాల తారుమారు. మళ్ళీ నామినేషన్లు అన్నారు. భళీ బ్రహ్మయ్యా! బలే యెత్తులు! ఇవి వల్లపల్లిమీద పారిస్తే యీపాటికి పైకెళ్లిపోయి యుండు వుకదా!

(10 వ పేజీ చూడండి)

చైనా డే

ఆంధ్ర కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి హెచ్చరిక:

"చైనాచరిత్ర మనకు బుద్ధిచెప్పాలి"

పండిట్ నెహ్రూ ఈనెల 9 వ తేదీని చైనాదినముగ పరిగణించవలెనని కోరియున్నాడు. మనము సామ్రాజ్యవాదుల, ఫేసిస్టుల దుండగీడుతనము వలన వరుసగా అబిసీనియా, స్పేనిష్ దినములు నలుపవలసి వచ్చింది. ఈనాడు మరల చైనాదినము కావింపనున్నాము. ఇది విచారకరమగు విషయమే. కాని ప్రతియుద్ధము, కష్టజీవులగు కార్మిక కర్షకులు తమ ఆర్థికరాజకీయ స్వాతంత్ర్య పోరాటంలో ఎలామెలగాలో, తప్పులను ఎలా సవరించుకోవాలో, ఎందువలన సామ్రాజ్య వాదము, ఫేసిజము ఇంత విచ్చలవిడిగా విజృంభించినదో ఒకపాఠము నేర్పినది.

చైనా విషయము చూద్దాము. జపాన్ ఫేసిస్టు విజృంభణకు కారణము విచారించితే చాంగ్—కై—షేక్ ప్రవర్తనా, కుమిన్ టాంగ్ పార్టీ భేదాలు స్పష్టంగా కన్పించుతాయి. మనదేశంలో కాంగ్రెసువంటి జాతీయసంస్థ చైనాలో ఒకటిఉంది. దానిని కుమిన్ టాంగ్ పార్టీ అంటారు. చైనా స్వాతంత్ర్య యోధుడయిన సన్ యట్ సేన్ చైనాలోని కమ్యూనిస్టు పార్టీతో 1923లో సంధి చేసికొని సామ్రాజ్య వ్యతిరేక ఉద్యమాన్ని నడిపాడు. 1924 లో కుమిన్ టాంగ్ పార్టీని

కామ్రేడ్ పి సుందరయ్య.

పునరిద్ధరించి పనిచేశాడు. ఆయన మరణించిన తర్వాతకూడ 1927 వరకు కుమిన్ టాంగ్ లోని జాతీయవాదులు కమ్యూనిస్టులు కలసి పనిచేశారు. కాని 1927 ఏప్రియల్ ప్రాంతాలనుండి చరిత్ర మారినది.

వూహాన్ రాష్ట్రాలలోను, ఇంకా కొన్నిప్రదేశాలలోను భూస్వాముల ఘోరాల్ని సహించలేక రైతులు తిరగబడ్డారు. ఈ తిరుగుబాటును అణచివేయాలని భూస్వాములు ధనికులతో కూడిఉన్న కుమిన్ టాంగ్ నిశ్చయించింది. 1927 జులై ప్రాంతాల కమ్యూనిస్టుపార్టీని కుమిన్ టాంగ్ నుండి వెళ్ళగొట్టారు. తర్వాత చాంగ్—కై—షేక్ అతిక్రూరముగా కమ్యూనిస్టులను అణచిన విషయము అందరకు తెలిసినదే.

కమ్యూనిస్టులను అణచిన నాటినుండి సామ్రాజ్య వ్యతిరేకపోరాటము సన్నగిలినది. 1931—35 సంవత్సరాలలో జపాన్ విజృంభించి చైనాలోని కొంత భాగాన్ని ఆక్రమించుకొన్నది. సామ్రాజ్య వ్యతిరేక పోరాటములో ఎన్నిసారులు కమ్యూనిస్టులు చేయూతనియ్యదలచినను జాతీయవాదులు నిరాకరించారు. దానిఫలితమే ఈనాటి జపాన్ యుద్ధము. 10 ఏండ్లకయినను చాంగ్—కే—షేక్, జాతీయవాదులూ తమ తప్పుగ్రహించి కమ్యూనిస్టులతో చేతులు కలిపి జపాన్ను ప్రతిఘటించు చున్నారు.

నేడు కాంగ్రెస్ లోనుండి కిసాను సంఘములను, తీవ్రవాదులను వెళ్ళగొట్టవలెనని మితవాదులు ప్రయత్నించు చున్నారు. దీనివలన మన స్వాతంత్ర్య పోరాటం సన్నగిల్లుతుందనడంలో సందేహంలేదు. కార్మి

(3 వ కాలం చూడండి)

గ్రంథావలోకనం

రష్యన్ కథలు

నేటి ఆంధ్ర సాహిత్యంలో కథ ఒక ప్రముఖ స్థానం ఆక్రమించింది. అది ఒక శుభ సూచకమే. కథలలో బెంగాలీ, హిందీ, ఇంగ్లీషు అనువాదాల దిగుమతి కూడా హెచ్చుగా ఉంది.

అనువాదాలు అనవసరమని మే మనం. ఒక వాఙ్మయం అభివృద్ధికి రావాలంటే, ఇతర భాషా పరిచయం-సంపర్కం కూడా అవసరమే. కాని అనువాదాలు అనువాదకుడు ఎన్నుకొనే సాహిత్యాన్ని బట్టి మంచో చెడ్డో, రూపాన్ని తాలుస్తాయి. ఇంకా అ అనువాదకునికి సాహిత్య ప్రపంచంలో గల 'స్థానాన్ని' బట్టి కూడా వుంటుంది. నేడు మన పత్రికలలో ప్రకటింపబడే అనువాదాలలో నూటికి తొంభై చెత్త... అలాంటివి అనువదించడం వాటిని ప్రకటించడం మన సాహిత్యానికీ, మన పత్రికలకూ తీరని నష్టం.

వార్లవారు 'స్వదేశ సంస్థానాలు,' 'నేటి రష్యా' రచనలతోను తమవ్యాసాలతోను 'జర్నలిస్టిక్ ఫీల్డు'లో ఒక ప్రత్యేక స్థానం సంపాదించారు. ఆయన గార్కీ, టాల్ స్టాయ్, డాస్టవస్కీ, అలగ్జాండర్ కుప్రిన్' లాంటి గొప్ప కథకులవే అనువదించారు. అనువాదం చాల సరళంగా రసవంతంగా ఉన్నది. కాని కథలను, రష్యావిప్లవానికి పూర్వం రచించినవాటినే ఎన్నుకొన్నారు. విప్లవంతో రష్యా సాహిత్యం కూడ ఎంతోమార్పు చెందింది. ఈనాటి కథలనుకూడ జతపరచివుంటే ఇంకా ఎంతో బాగుండేది.

రష్యా సాహిత్యచరిత్ర, కథకుల జీవిత సంగ్రహం అనువాదకులు పరిచయ పరిచారు.

ముఖపత్రంమీద గార్కీ—గారి బొమ్మఉంది. తక్కిన ప్రచురణ కర్తల లాగానే నవయుగ ప్రచురణాలయం వారు కూడ చౌక కాగితాన్ని వేశారు. మొత్తంమీద గెటప్ బాగా ఉంది.

152 పేజీలు. వెల తెలియదు. ప్రకాశకుల విజ్ఞప్తి ననుసరించి వారి పుస్తకా లన్నిటి లాగానే 'వేడకు తగ్గదు, అర్ధరూపాయకు మించ'దని ఆశ. ఇలాంటి ప్రచురణాలయాన్ని అందరూ ప్రోత్సహించడం, అవసరం.

పుస్తకాలకు:-

నవయుగ ప్రచురణాలయం,
పెడసనగల్లు
కృష్ణా జిల్లా.

నా రష్యా యాత్ర

రష్యాయాత్ర పేరిట 1934 లో నిత్యనారాయణ బెనర్జీవ్రాసిన గ్రంథానికిది అనువాదం.

రష్యాఅంటే సుముఖులికంటె విముఖత కలవాడా బెనర్జీ, అని అనిపిస్తుంది అనువాదకుని 'ఒకచిన్న విషయంవల్ల.'

బెనర్జీ ఎన్నో సందేహాలు వెలిబుచ్చినా, సోషలిస్టు దృక్పథంలేక చాలావిషయాలు అర్థం చేసికోలేకపోయినా "పెట్టుబడి దారీదేశ పత్రికలు చెప్పినటు రష్యనలు పెడసరం కఠినంగాఉండరనీ" ఒప్పుకోవాలసి వచ్చింది. ఇంతేకాదు ఇలాంటి అబద్ధాల పుట్టలను ఎన్నో బయిటికి లాగగల్గాడు.

పైగా రష్యను కళను గూర్చి "రంగంమీద నీలాకాశాన్ని, పూర్ణచంద్రుణ్ణి నిజమనిపించే టంతఅద్భుతంగా ప్రదర్శించడం నేనెక్కడా చూడలేదు"ని పొగడవలసివచ్చింది. ఇలాంటివే ఎన్నో అపోహలు తీర్చుతుంది రష్యా బెనర్జీకి.

1934 నాటిదయినా, రష్యాను చూచి హర్షించిన గ్రంథాలు ఇంకా ఎన్నో ఉన్నా ఈ అనువాదం వృథా కాదు. రామమోహన్ గారి అనువాదం బాగా ఉంది.

★ కత్తిరింపులు ★

కల్మషము

అహమ్మదాబాద్ సమ్మెసందర్భంలో 'హరిజన్'లో మహాదేవదేశాయిగారు శ్రీయుత గుల్జారీలాల్ నందాగారి ప్రాణములు తీయడానికి ప్రయత్నాలు జరిగినట్లు ఒక ప్రెస్ రిపోర్టు తెలిపినట్లువ్రాశారు. జర్నలిజం లో సత్యము నంటిపెట్టుకొని జాగ్రత్త కల్గి యుండవలెనని బోధించువారే దీనిని నమ్మి 'హరిజన్' వంటి పత్రికలో ప్రకటించుట ఆశ్చర్యమని నేను వారికి వ్రాశాను. దేశాయిగారు దానికి జవాబు వ్రాశారు. "నేను ప్రెస్ రిపోర్టుపై ఆధారపడినా దానినినమ్మలేదు. కాని ఆ భయంకర రిపోర్టులో ఏమాత్రం సత్యమున్నా ఎంత చెడ్డగా ఉంటుంది! కాబట్టి, దానికి సంబంధించిన వారి దృష్టి అటు మరల్చడానికి నేను ప్రకటించాను. ఏమయినా, దాన్ని సవరించుతాను." (గుజరాతునుండి అనువాదము) ఇంకా దేశాయిగారి లేఖలో, నందాగారు "తనను బెదరించుతూ వ్రాసిన లేఖలు చాలా వచ్చినవి, కాని చంపడానికి ఏమీ ప్రయత్నం జరిగలేదని" మహాదేవ దేశాయిగారికి వ్రాశారట. మహాదేవ దేశాయిగా రవలంబించిన విధానం విస్మయం కల్గించుతున్నది. భీతి ప్రబలుచున్న సమయంలో హరిజన వంటి ఉత్తమ పత్రికలో కార్మికపక్షంపై దురభిప్రాయం కల్గించే రిపోర్టును దేశాయిగారు ప్రకటించారు. దానివలన అపాయమప్పుడే జరిగిపోయింది. తమ స్వపక్షప్రచారంకోసం ఇలాంటి అబద్ధపు రిపోర్టులను ఉపయోగించుకోవడం 'సత్యం' అనే భావనకు చాలదూరం. ఇది 'సత్యం' అనే పేరిట జరిగే కుట్రను వెల్లడిస్తుంది. ఇది అసత్యాన్ని నిజమని భ్రమగల్గించడం (Suggestio Falsi) ప్రజాసామాన్యం యొక్క తీవ్ర ఉద్యమాన్ని నాశనం గావించదలచినపుడు, అణచ దలచినపుడు, మహాశయులెంతవరకు పోగలరో తెలియ జేస్తుంది. "సత్యము, అహింస" పేరిట సృష్టింప బడనున్న వివాదానికి కప్పిన తెరను తొలగించి నిజాన్ని గ్రహించే శక్తి ప్రజలు వృద్ధి పరచు కోవాలి.

దినకర మెహతా
25-12-37 (కాంగ్రెస్ సోషలిస్టు)

(1 వ కాలం తవాయి)

కులు, కర్షకులు తమదైనిక జీవితంకోసం పోరాడుతున్నప్పుడు, వారితో కలసి వారి కనీసపు హక్కుల కోసరం పోరాడుతూ, రాజకీయపోరాటాన్ని జోడించినపుడే కాంగ్రెస్ స్వాతంత్ర్యం సంపాదించగల్గుతుంది. ఇది గుర్తించక అతివాదుల వెళ్ళగొట్టితే కాంగ్రెస్ కే ఆత్మవినాశనం. స్వాతంత్ర్య పోరాటానికి గొడ్డలిపెట్టు. చాంగ్—కే—షేక్ కు తనతప్పును గుర్తించడానికి 10 ఏండ్లుపట్టినా, కాంగ్రెస్ మితవాదులకు అంతకాల మనవసరము.

కాబట్టి చైనాదినమున, సామ్రాజ్యవాదము, ఫేసిజము అంటే ఏమిటో తెల్పుచూ, యుద్ధప్రతికూల ప్రచారంచేస్తూ, చైనాలోని కుమిన్ టాంగ్—కమ్యూనిస్టుల విభేదమును వెల్లడించుచూ, నేడు కాంగ్రెస్ లోని మితవాద నాయకుల ధోరణి తప్పనిగ్రహించేటట్లు తెలియపరచుతూ ఉపన్యాసాలు గావించాలి. జాతీయైక్య సంఘటనయొక్క ఆవశ్యకత తెలియజేయాలి.

సభలు, జపాన్ ప్రతికూల ఉత్సవాలు, జరిపి విరివిగా విరాళములు పోగుచేసి పంపాలి. సోషలిస్టులందరూ ఆదినమున అప్రమత్తులై కృషిచేయాలి.

"హాకిది అవమానం."

"ఎడ్యుకేషనల్ రూల్సులో 8 వ ప్రకరణం తొలగించేదాకా మేము నిద్రపోము"

ప్రస్తుతం అమలులోఉన్న మద్రాసు ఎడ్యుకేషనల్ రూల్సులో డిసిప్లినరీ రెగ్యులేషన్స్ అను పేరుతోఉన్న 8 వ అధ్యాయం విద్యార్థుల కుండవలసిన కనీసపు హక్కులను కూడ భంగము కలిగించు చున్నది. ఆ అధ్యాయ మనువదించి యీక్రింద పొందుపరచు చున్నాము.

8 వ అధ్యాయము.

93 వ పేరా. న్యాయశాస్త్ర ప్రకారముగా ప్రభుత్వ వ్యతిరేకోద్యమములకు శిక్షింప బడినట్టి ఏ విద్యార్థి కూడా ప్రభుత్వపు అనుమతిలేనిదే కళాశాలలో చేర్చుకొనబడ కూడదు ప్రభుత్వాధికారమునకు వ్యతిరేకముగా కొనసాగించు రాజకీయాందోళనలో పాల్గొన్నట్టి పట్టభద్రులు కాని (గ్రాడ్యుయేట్స్) పట్టభద్రులు కానివారు కానీ (అండర్ గ్రాడ్యుయేట్స్) కాలేజి రిజిస్టరులో చేర్చుకోబడ కూడదు. విద్యార్థిదశలో ఉన్నట్టివారు సంబంధ ముంచుకో దగనట్టి ఏప్రజా యుద్యమం లోకూడా ప్రాముఖ్యముగ పాల్గొనుటను ప్రధానోపాధ్యాయులు వారి ఇష్టప్రకారం నిషేధించ వచ్చును.

94. పౌర జీవితంలోనూ కళాశాలా విద్యాకార్యక్రమంలోనూ, జోక్యం కలుగ జేసికొనునట్టి రాజకీయాందోళన లోనూ, రాజకీయ సభలలోనూ, కాలేజీ విద్యార్థులు జోక్యము కలుగ జేసికొను నెడల ప్రధానోపాధ్యాయులు అట్టివారిని సస్పెండు చేయుట కానీ, ఎక్స్పెల్ (పూర్తిగా తొలగించుట) చేయుటకానీ, వారికి టరమ్ సర్టిఫికేట్లను కొంత కాలపరిమితి వరకూ ఇవ్వనిరాకరించుట కానీ, మరియు యూనివర్సిటీ రెగ్యులేషన్ ప్రకారంగా అతనిపై చర్య తీసికొనే ఉద్దేశంతో యూనివర్సిటీకి రిపోర్టుచేయుటగానీ, చేయవచ్చును.

95. రిజిస్టరులో ఉన్నట్టి పట్టభద్రుల యొక్కగాని, పట్టభద్రులు కాని వారియొక్కగాని ప్రవర్తనను క్రమగతంగా చేయుటకు శాశ్వతంగా గాని, తాత్కాలికంగా కాని, అప్పుడప్పుడు ప్రధానోపాధ్యాయులు గాని, కళాశాల యొక్క హాస్టల్ యొక్క నిర్మింపబడ్డ యధికారులుగాని, డిసిప్లినరీ రూల్సును నిర్ణయించి జారీ చేయ వచ్చును.

96. రిజిస్టరులోఉన్న పట్టభద్రుల యొక్క గాని, పట్టభద్రులు కాని వారియొక్క గాని, కాలేజీ లేక హాస్టలుయొక్క వెలుపల ప్రవర్తనను క్రమగతంగా చేయుటకు శాశ్వతముగా గాని, తాత్కాలికం గాగాని అప్పుడప్పుడు ప్రధానోపాధ్యాయులుగాని కాలేజి యొక్క హాస్టలుయొక్క నిర్మింపబడ అధికారులుగాని (A) 93, 94, రూల్సును పాటించే యేర్పాటు చేయుటకు (B) కాలేజీ, లేక హాస్టలుయొక్క పరపతి ప్రఖ్యాతులను కాపాడుటకు అవసరమగు రూల్సును చేయవచ్చును.

97. ప్రధానోపాధ్యాయులకు కాలేజి లేక హాస్టలు అధికారులకు ఈక్రింది శిక్షలను విధించు విషయమునై సంపూర్ణాధికార మివ్వబడినది. (1) జరిమానా విధించుట (2) హాజరు పోగొట్టుట (3) టరం సర్టిఫికేట్లను పోగొట్టుట (4) సస్పెండు చేయుట (5) ఎక్స్పెల్ చేయుట.

98. ఒక కాలేజీ ప్రొఫెసరుగాని లెక్చరరుగాని, తనపదవిని దుర్వినియోగపరచును రాజకీయ ప్రభుత్వ వ్యతిరేకభావాలను లేక అసహ్యమునకు అసంతృప్తికి తోడ్పడే భావాలను. జొప్పించుట లేక రాజకీయాందోళనవైపుకు విద్యార్థుల మనస్సులను తోడ్కొనిపోవుట, రాజకీయ మహాసభలకు వెళ్ల ప్రోత్సహించుట స్వయంగా అట్టి మీటింగులకు తీసికొనివెళ్ళుట తాను నియమింపబడునట్టి కాలేజీయొక్క కార్యక్రమమును, లేక జీవితమును చెల్లాచెదరు చేయునట్టి లేక చెడగొట్టునట్టి యే కార్యవిధానమునైనా అవలంబించుట, మొదలగు పద్ధతులు కర్తవ్య పరిపాలనా భంగమునకు తోడ్పడునవిగా భావించి అట్టివారిపై డిసిప్లినరీ చర్య తీసికోవచ్చును.

రికగ్నైజ్డ్ స్కూలు

99. న్యాయశాస్త్రప్రకారం ప్రభుత్వ వ్యతిరేకోద్యమములకు శిక్షింపబడిన యే విద్యార్థికూడా ప్రభుత్వపు అనుమతిలేనిదే యే కాలేజీలో చేర్చుకోగూడదు, యే మేనేజరుకుగాని కమిటిలోగాని, సంస్థలోగాని, ఉన్న మెంబరుకుగాని, కాలేజీ ప్రొఫెసరుకుగాని, లెక్చరరుకుగాని తన పదవిని దుర్వినియోగపరచుచు- రాజకీయ ప్రభుత్వ వ్యతిరేక భావాలను లేక అసహ్యమునకు అసంతృప్తికి తోడ్పడే భావాలను జొప్పించుట, రాజకీయాందోళనవైపుకు విద్యార్థుల మనస్సులను తోడ్కొనిపోవుట మొదలగువాటికి అనుమతి యివ్వబడదు, మరియు రాజకీయ సభలకుగాని లేక యే రూపములోనైనయున్న రాజకీయాందోళనలో జోక్యము కలుగజేసికొనుటకు గాని విద్యార్థులకు అనుమతి యియ్యకూడదు.

100. ఉపాధ్యాయుల చేత లేక మేనేజింగు అధికారులచేత దుష్ప్రవర్తన చేయుటకు ఒత్తిడి చేయబడుట లేక ప్రోత్సహింపబడుట లేక అనుమతి యివ్వబడుట జరిగే సందర్భంలో డైరెక్టరుగారు ఉచితముగా హెచ్చరిక జేసినామీదట గూడ నేరము కావించిన స్కూలుమీదనుండి రికగ్నైజును ఉపసంహరించుట గాని గ్రాంటును ఉపసంహరించుటగాని చేయవచ్చును. ప్రభుత్వ విద్యార్థి వేతనమునకు పోటీచేయుట మరియు గవర్నమెంటు స్కాలర్సను పొందుటయును అవచ్చును.

101. ఉపాధ్యాయుని యొక్క బహిరంగోపన్యాసాలు తన పోషణక్రిందనున్న విద్యార్థుల లేతమనస్సులలో, జొరబడి విద్యార్థుల యొక్క సామాన్యాభివృద్ధికి భంగకరములుగా గాని అధికారిమీద రహస్యంగా తిరుగుబాటు చేయునట్టి సిద్ధాంతములు కల్గియున్నవిగా గాని భావి జీవితాభివృద్ధిని ఆటంక పర్చునట్టివిగా గాని

పౌరులుగ వృద్ధి పొందుటకు ఆటంక పరచుటకు తోడ్పడునట్టివిగగాని ప్రత్యక్షముగ విద్యార్థులను రాజకీయ సభలకు తోడ్కొని పోవునట్టివిగ గాని అట్టి సభలుకావలెనని ప్రోద్భలము చేసినట్టివిగ గాని యున్నయెడల నవి కర్తవ్య పరిపాలనా భంగమునకు ప్రూపుకొనునని యెంచి అతనిమీద డిసిప్లినరీ చర్య తీసికోవచ్చును.

ఈ అధ్యాయము చూడగనే ప్రతివానికి ఆశ్చర్యము ఉద్రేకము కలిగితీరును. దొంగ కన్నము మొదలగునవి చేసి శిక్షింప బడ్డ వారికైనా యీచట్టము చదువుకొనుట కవకాశ మిచ్చుచున్నది, కాని స్వాతంత్ర్యం కోసం శిక్షింపబడ్డ స్వతంత్ర యోధులకు మాత్రం అవకాశమిచ్చుటలేదు. చట్టంలో రాజకీయాలలో యేకొద్దిగనైనా జోక్యం కలుగజేసికొను విద్యార్థులపై చర్య తీసుకొనుటకు యెన్ని అవకాశాలున్నా నూటికి దెబ్బదితుండి ప్రధానోపాధ్యాయులు యింతకఠినముగ శిక్షలను విధింపకపోవుట చూడగా వారి దృష్టిలోకూడా యీచట్టము హేయముగను అనవసరముగను ఉన్నట్లు తోచుచున్నది. విద్యార్థుల నెల్లపుడు అణచిపెట్టి యుంచవలెననెడి యే నిరంకుశులో తప్ప ఎవ్వరూ దీని నామోదించజాలరు, ఇట్టి చట్టమును రద్దుకావింప బూనుకొనుట ప్రతి విద్యార్థియొక్క ధర్మము కర్తవ్యమూ అని వేరుగ చెప్పనక్కరలేదు, ప్రస్తుత భారతదేశ స్థితి గతులను బట్టి ఆలోచించిన యెడల యీ చట్టం విద్యార్థులను యినుప గొలుసులతో కాళ్ళు చేతులు కట్టి యినుపబోనులో బాధించినట్లున్నదని తోచక మానదు. స్వాతంత్ర్యమో స్వాతంత్ర్యమో యని గగ్గోలుపెడుతున్న యీరోజుల్లో స్వాతంత్రమే పరమాశయము, పరమలక్ష్యముగాగల కాంగ్రెసు మంత్రివర్గ మధికారంలోనున్న యీరోజులలో స్వాతంత్ర్యోద్యమానికి ప్రతిబంధకరమగు నీచట్టముండుట కాంగ్రెసు సంస్థకునూ ప్రతి భారతీయ విద్యార్థికి నీ అవమానకరము. మన మద్రాసు మంత్రివర్గము యీ చట్టమును వెంటనే రద్దు చేయునట్లు అన్ని కాంగ్రెసు సంఘాలు అన్ని విద్యార్థిసంఘాలు తీవ్రమైన ఆందోళన చేయవలెను. ఈ చట్టమును తొలగించినగాని విద్యార్థులు తమ మిగిలిన కనీసపు కోర్కెలను సంపాదించుకొన జాలరు. కొద్దిరోజుల్లోనే ఆంధ్ర విద్యార్థి ఫెడరేషన్ వర్కింగ్ కమిటీ సమావేశమై యీచట్టాన్ని రద్దుచేయవలసినదిగా ప్రభుత్వమునకు దెలియ జేయుటకుగాను ఒకరోజును ప్రత్యేకింపనున్నారు. ఆనాడు విద్యార్థి సోదరులందరూ ఊరేగింపులూ అసమ్మతి సభలూ జరిపి ప్రభుత్వమునకు స్థానిక కాంగ్రెసు సంఘాలకూ చట్టాన్ని రద్దు చేయించ వలసినదని తెలియ చేయవలెను. ప్రజాభిప్రాయం ప్రకారం నడచుకొనుటయే తమ కర్తవ్యమని చెప్పుచున్న మన కాంగ్రెసుప్రభుత్వము యీ స్వాతంత్ర్యోద్యమానికి ప్రతిబంధకమగు చట్టాన్ని రద్దుచేయుకయుండునని అనుకొనజాలము. మనము ఆందోళన జరిపి తీవ్రమగు నసమ్మతి తెలియజేయు నెడల తప్పక యీ కోర్కె నెరవేరగలదు. ఈ చట్టం రద్దగువరకూ ప్రతి విద్యార్థి కూడా ఆందోళన జరపడానికి బద్ధకంకణుడు కావలయును. ఈ చట్టం తొలగిననే కాని విద్యార్థిసంఘాలకు తద్వారా భారతదేశ శృంఖలాలకు ముక్తి కలుగదు. కార్యదీక్ష గల్గి ప్రతివిద్యార్థి సంఘమూ ఆ తేదీకై నిరీక్షింప వలసినదిగా హెచ్చరిక.

కాట్రగడ్డ రాజగోపాల రావు

చైనా డే

యువజనులకు విజ్ఞప్తి

పండిత జవహర్‌లాల్ జనవరి 9వ తేదీన భారతదేశ మంతటా చైనా దినము జరిపి చైనా సహాయార్థం విరాళాలు వసూలు చేయుమని ప్రకటన గావించారు. ఆంధ్ర యువజనులు ఆంధ్రదేశములో మూల మూలల 9వ తేదీన సభలు జరిపి సామ్రాజ్య వాదముయొక్క నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియ జెప్పాలి. చైనామీద దాడి సలిపి పిల్లలు స్త్రీలు సామాన్యప్రజ అనే విచక్షణ లేకుండా విమానాలనుండి బాంబులను వేసి నిర్దయ హత్య చేయుచున్నది జపాను సామ్రాజ్య వాదమే. మనదేశములో జలియన్‌వాలాబాగ్ లో పదివేల మందిని బలిచేసినదీ, బెంగాలులో వేలకొలది యువకులను ఆహుతిగొనినదీ నిర్బంధ శాసనాలతో నేటివరకు మన స్వాతంత్ర్య భావాలను అణచివేయుచున్న బ్రిటిషు సామ్రాజ్య వాదమే. చైనాలో అనేక కమ్యూనిస్టులు జాతీయైక్య సంఘటనలో పాల్గొని జపాన్ దాడిని ఆపాలని కొమిన్‌టాంగుకు రాయబారాలు పంపినప్పటికి చాంగ్ కై షెక్ ఒప్పుకో లేదు. చివరికి ప్రజల వత్తిడిచే జాతీయైక్య సంఘటనలో చేరాడు. అందువలననే అంత ఆయుధ బలమున్న జపానును చైనా ఎదిరించ గలుగుచున్నది. మనదేశములో కాంగ్రెసు మితవాదనాయకులు శాసనసభల గద్దెల మీద కూర్చొని పోరాటము లేకుండానే స్వాతంత్ర్యం వస్తుందని రైతు కూలీసంఘాలు అవుసరంలేదని చెప్పుచూ స్వాతంత్ర్య పోరాటాన్ని సన్నగిలజేస్తున్నారు. రైతుసంఘాలలో వున్న కాంగ్రెసు సభ్యులను రైతు సంఘాలలో నుండి బైటికి రావలసినదని బీహారురాష్ట్రీ కాంగ్రెసు కమిటీ ప్రకటించింది. సంయుక్త పరగణాల్లో కిసానుసభలో చీలికలు కలిగించేరు. ఆంధ్రదేశములో ఎగ్రబండాను సిద్ధంటున్నారు. ఈవిధంగా జాతీయైక్య సంఘటనను ఏర్పడనీయకుండా అంతరాలు కల్పించుతున్నారు. బ్రిటిషు సామ్రాజ్య వాదాన్ని యెదుర్కొనటానికి రైతుకూలీ మొదలైన సంఘాలకు కాంగ్రెసులో సంఘు ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆందోళన చెయ్యాలి. కాంగ్రెసు మితవాద నాయకుల మాటలలోని బూటకమును ప్రజలకు తెలియజెప్పాలి. అంతేగాక ప్రపంచంలో సామ్రాజ్యవాదం వల్ల క్రుంగి కృశించుచున్న ప్రజలందరు ఏకమైననే గాని సామ్రాజ్యవాదమును రూపుమాప జాలమని చెప్పాలి. విరాళాలు ప్రోవుచేసి రాష్ట్ర యువజన సంఘు సహాయ కార్యదర్శికి పంపాలి. ఈవిషయమై జిల్లా యువజన సంఘాలు తగుశ్రద్ధ తీసుకోవాలి.

చంద్ర రాజేశ్వర రావు,
సహాయ కార్యదర్శి
ఆంధ్రరాష్ట్ర యువజనసంఘం.

వెంట్రప్రగడ
(Via) ఇందుపల్లి
కృష్ణాజిల్లా.

మహిళల విజ్ఞప్తి

నేడు జపాన్ సామ్రాజ్యవాదం చైనాజాతీయ స్వాతంత్ర్యాన్ని కొల్లగొట్టి, ప్రజాసామ్యిక విధానానికి భంగకరమగునట్లు తన ఫాసిస్టు నిరంకుశత్వాన్ని కొనసాగించడానికి ఉరకలు వేస్తూన్నది. ఫాసిస్టుదౌర్జన్యం ఒకవైపున స్పెయిన్‌లోను, మరియొకవైపున చైనాదేశంలోను రాక్షసకృత్యాలను యధేచ్ఛగా సాగిస్తూంది. వైరంపు దేశాలలోను నగరములను ధ్వంసము చేసి, నిరపరాధులగు స్త్రీలను, పురుషులను, పసిపాపలను తన మారణ యంత్రాలకి బలి కావిస్తూంది ఈ ఫాసిష్టు దౌర్జన్యం. భస్మీ పటలాలైన పట్టణాలలో నిరపరాధుల కళేబరాలపై తాండవనృత్యం చేస్తున్నారు ఫాసిష్టు నిరంకుశ నాయకులు.

ఈ దురంతాలను అరికట్టడానికి అందరూ పూనుకోవాలి. ఫాసిష్టు రాజ్యాంగ విధానంలో స్త్రీకి వంటయిల్లేగతి; దాస్యమే శరణ్యం. కావున, స్త్రీలందరూ ఫాసిజాన్ని తీవ్రంగా ప్రతిఘటించాలి. జనవరి 9వ తేదీనాడు మహిళా సంఘాలు కూడ సభలు జరపాలి. స్త్రీలు విశేషంగా ఈ సభలలో పాల్గొనేటట్లు చూడాలి. తగుసహాయం చేయాలి.

రాజమండ్రి
1—1—38

ఇట్లు,
బత్తుల కామాక్షమ్మ,
అధ్యక్షురాలు

సి. సురాబాయి
ఎం. పుష్కరాంబ
కార్యదర్శులు.

తూర్పుగోదావరి జిల్లా మహిళాసంఘం,

★ భారతదేశం: స్త్రీల దాస్యం ★

(4వ పేజీ తరువాయి)

భారతదేశంలో సమాజం పురుషుల పక్షపాతాన్ని జూపుతుంది. స్త్రీపట్ల అత్యాచారాలు చేస్తూ స్త్రీలకే కధమైన హక్కులూ లేకుండా చేసింది. స్త్రీకి వివాహంవృత్తిగా సాంప్రదాయికంగా దొరకనే దొరికింది.

కనుక ఆమె ఇంకో వృత్తిని యేవిధంగా నిర్వహించుకో గలుగుతుంది, అనేదే వారి ఉద్దేశ్యము. యీవిధంగా వివాహం పేరుతో స్త్రీలని పురుషునికి బానిసగా చేసింది సంఘం.

స్త్రీ తాను విద్యావతియై సమాజ సంబంధమైన శాసనాల్లో స్వాతంత్ర్యం పొందినప్పుడు, తను తన జీవితావసరాలకి ఇతరులమీద ఆధారపడకుండా ఉన్ననాడే స్వతంత్రురాలు కాగలదు. అయితే నేటి హెచ్చు తగ్గు సమాజంలో యివన్నీ సంభవమేనా? ధనికులు తమ ఫాక్టరీల్లోనూ, జమీందార్లు తమ భూముల్లోను, నిస్సందేహముగా స్త్రీలను కూడా పనిలో చేర్చుకుంటూన్నారు. "మేము ఆధునికయుగంలోలా పక్షపాతం లేకుండా స్త్రీలకి స్వేచ్ఛగా సంపాదించుకోగల అవకాశం యిస్తూన్నా" మని గర్విస్తూ చెపుతున్నారు. అయితే యిది ఎవరి మేలుకోసం? ఫాక్టరీల్లోను వ్యవసాయ కూలీల్లోను స్త్రీలను తక్కువ కూలికి చేర్చుకుంటూన్నారు. పాశ్చాత్య దేశాల్లో కూడా పురుషునకు రూపాయిస్తే, అదేపనికి స్త్రీకి అర్ధరూపాయి కూలి నిస్తారు. ఈవిధంగా స్త్రీలను తక్కువ కూలికి చేర్చుకుని కోట్లకొలది పురుషులను నిరుద్యోగులను చేస్తూన్నారు. ధనికవాద స్వార్థమునకై స్త్రీలకు పని యివ్వడానికి గల ఉద్దేశ్యం కొంత కూలి కలిసి వస్తుందనేనా? యిట్టి స్వార్థపరులైన ధనికవాదులా స్త్రీ స్వాతంత్ర్యాన్ని ప్రసాదించేది? కాదు. స్త్రీలకి స్వాతంత్ర్యాన్ని, స్త్రీలకి సంపాదించుకోగల అవకాశమిస్తూ పురుషునితోబాటు స్త్రీలకి కూడా సమాన స్థానం సోషలిజమే యిస్తుంది.

యంత్రాల్ని స్వలాభం కొరకు గాక ప్రపంచ మానవ జీవనానికి అవసరమైన వస్తువుల్ని ఉత్పత్తి చేయడం కోసం నడిపిస్తూ సుఖ జీవనానికి కావలసిన అవసరాల నిస్తుంది సోషలిజం.

స్త్రీలకి కూడా ఫాక్టరీలలోను, కోర్టులోను సమాన స్థానం యివ్వటంలో సోషలిజం యొక్క ఉద్దేశం కూలీల కూలి కలిసి వస్తుందనీ, వారి కూలి సపహరించుదామనీ పురుషులను నిరుద్యోగుల్ని చేద్దామనీ కాదు. స్త్రీ జాతికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని కలిగేటట్లు చేయడమే సోషలిజం ఉద్దేశ్యము. దీనికి ఉదాహరణ సోవియట్ రష్యాయే! రష్యాలో పురుషులతో సమానంగా పని చేయుటకు స్త్రీల కవకాశముంది. స్త్రీలకు ప్రసవసమయమందూ, ప్రసవించిన తరువాత అనారోగ్య సమయాల్లోను జీతంమీద శలవిచ్చి వారి కెట్టి యిక్కట్లొచ్చినా ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది. అయితే ఈపని నేటి మన హెచ్చు తగ్గు సమాజం ఇవ్వకలదా? దీని కేమని మన బూర్జువా మహిళాసంఘం జవాబు చెప్పుతుంది?

అందరికీ జీవితానికి సరిపడ్డ వేతనం సోషలిజం ఇవ్వగలదు! ఈపలుకులు నేటి బూర్జువా మహిళా సంఘాని కగమ్యంగా ఉంటాయి కాబోలు!

పైగా స్త్రీలకి ఈవిధమైన స్వాతంత్ర్యం స్వేచ్ఛ యిస్తే కుటుంబ సౌఖ్యం నశిస్తుందనీ భార్యా భర్తలకుండే అన్యోన్యప్రేమ పోతుందనీ, వ్యక్తి భేదాలకీ తావుండదనీ, స్త్రీ పురుషభేదాల్లో భయంకర సంఘటన కల్గుతుందనీ, మానవజీవనం పశుజీవనంగా మారుతుందనీ కొందరి భావం. సోషలిజం వస్తే "మానవ జీవనం పశుజీవనంగా మారుతుం" దనే భయమెందుకో?

నేటి ధనిక ప్రభుత్వంలో ఎన్ని కోట్లమంది పశుజీవన మనుభవించుట లేదు? ధనికవాదంలో నీచం ఉంది. సోషలిజంలో లేదు. ధనవంతులు ధనబలంచేత ఎంతమంది స్త్రీపురుషులను బంధించడం లేదు, వీరి సంకెళ్ళకు గురియై ఎన్ని కోట్లమంది హింస పడడం లేదు? ఇవన్నీ పశుజీవనానికి నిదర్శనం కాదా? మతాధికారులమనీ, ధనాఢ్యులమనీ ప్రగల్భాలు కొట్టి సమాజాన్ని మోసపుచ్చడం నీచం కాదా?

సోషలిజం కోరునది స్త్రీలు పురుషులూ ఒకరి నొకరు వంచన చేసుకొమ్మని కాదు. ఒకరి నొకరు నిర్దాక్షిణ్యముగా చూచుకొమ్మని కాదు. సమాజం యొక్క గాని, వ్యక్తులయొక్క గాని, భయం లేకుండా నిజమైన మానవ ప్రేమ నేర్చుకొమ్మనే కోరుతుంది. ధనికసమాజంలో లాగ బలాత్కారపు ప్రేమగాని, ఉపాసకులమని మోసగించి స్త్రీలను మూర్ఖులను చేసి మూర్ఖప్రేమ తీర్చుకొమ్మని కాదు. నిజమైన మానవప్రేమ ననుభవించడానికి సోషలిజంలో స్థానముంది.

ఒకటేమిటి. నిజమైన స్త్రీస్వాతంత్ర్యము సోషలిజమే తేగలదు. నిరంకుశ బానిసత్వాన్ని నిర్మూలం చేసేది సోషలిజం.

ఇట్టి స్త్రీ స్వాతంత్ర్యానికి అడ్డులేక పోలేదు. సమాజాన్ని లెక్కచేయక అతిక్రూరంగా వివాహ పాశాన్ని వృద్ధిచేసి పురుషులకన్న స్త్రీలు యోగ్యులనీ అబలలనీ ఎంచి స్త్రీలను యంత్రముగా త్రిప్పే నిరంకుశం నాశనం చేయాలి. అంటే తమ బానిస నివృత్తికై మన స్త్రీలు తమ్ము ఏసమాజం తీవ్రముగ అణచిపెట్టుతోందో ఆసమాజ స్వభావాన్ని గ్రహించి సంపూర్ణ స్వరాజ్యానికై పోరాడే మన సోదరులతో కలసి కృషి చేయాలి. జయం పొందాలి. ఆనాడే బానిసత్వపు సంకెళ్ళు బ్రద్దలవుతాయి.

హుండామాల్కాదారుల దారుణచర్యలు

నిర్బంధిత రైతుల విడుదల

చేళ్లకుప్పల పై మాల్కాదారుగారి సీళ్లు

45 సం॥ ఫసలీవరకున్న బకాయీల్నిగూర్చి జక్కరఖండపు రైతులపై పొందియున్న డిక్రీ మొత్తము వసూళ్ల నిమిత్తము జప్తులు, జబర్దస్తీలు సాగించుట. జప్తును ధిక్కరించి, జప్తుమానూలు అక్రమముగా స్వాధీనము చేసుకున్నారని శ్రీయుతులు పన్న రామస్వామి, దున్న రాజయ్య, గోకిడి కామయ్య వారిని గత 20 దినాలుపైగా పోలీసువారిచే కేసు పెట్టి నిర్బంధము చేయుట మున్నగు వివరాలు యిదివరకే ప్రకటించబడెను.

ఈరోజు పై ముగ్గురిని సోంపేట సబ్ జైలు నుండి బారువపేట రైతుసంఘనాయకులగు శ్రీయుతులు బెందాళం లక్ష్మీనారాయణ (ఉపాధ్యక్షులు) తెప్పల అప్పలస్వామి, పుక్కళ్ల పార్వతీశం (కార్యదర్శులు) మున్నగువారు జామీనుండగా విడుదల గావింపబడిరి.

సన్మాన సభ

20 దినాలుపైగా నిర్బంధమునుండి విడుదలైన దీన రైతులను సన్మానించుటకు బారువ తిలకుపార్కు వద్ద పౌరులసభ యేర్పాటు చేయబడెను. సోంపేటనుండి విడుదలైవచ్చుచున్న నిర్బంధితులకు మంగళవాయిద్యములతో పౌరులెదురేగి పూలమాలాంకృతులుగాచేసి పూరేగింపుతో సభాస్థలమునకు తీసుకొనివచ్చిరి. శ్రీ బెందాళం లక్ష్మీనారాయణగారు సభను ప్రారంభించుచు జక్కరఖండముపై జమిందారులకు రైతులకు గత 5 సం॥ నుండి జరిగిన లావాదేవీలు జమిందారులు జరిపిన జప్తులు, వారంట్లు, కేసులు నిర్బంధాలు గూర్చి సవిస్తరముగా తెలియజేయుచు, రైతులందరిపక్షమున నిర్బంధితులను సన్మానించగలిగే అవకాశము లభించినందులకు కృతజ్ఞత తెలియజేయుచు సభకు శ్రీమద్దే రామచంద్రుడుగార్ని అధ్యక్షతవహింపమని కోరిరి. శ్రీ తెప్పల అన్నయ్యనాయుడుగారు దానిని బలపరచుచు రైతులుహక్కు భుక్తములు కాపాడుటకై యింతటి త్యాగము ధైర్యము ప్రకటించిన నిర్బంధితులు పూజనీయులేగాక రైతులోకానికి మార్గదర్శకులని నుడివిరి. తదనంతరము జిల్లారైతుసంఘ కార్యదర్శియైన శ్రీ గౌతు లచ్చన్నగారు దీర్ఘముగ ఉపన్యసించిరి. గత 17 సం॥ నుండి జరుగుచున్న రైతుద్యమమందు నిజమగు రైతుసభ వీరసన్మానము యీనాడీ బారువలో జరిగినందుకు గర్వపడుచుంటిననియు, యీ పరిస్థితులలో రైతులకర్తవ్యము, ఋణనివారణబిల్లు చర్చలు, రాబోయే జమిందారీ విచారణసంఘమునకు సాగించవలసియున్న సాక్ష్యసన్నాహము రైతుసంఘాలు బలపరచుకోవలసిన అవశ్యకత మున్నగు అనేక విషయాలు గూర్చియేగాక యీవేళ ఉదయమే బారువ హుందామాల్కాదారు చేళ్ళకుప్పలపై సీళ్ళు వేయుటకై కళ్ళములకు వెళ్ళుటలో తనకు వారికి జరిగిన సంభాషణగూర్చి విపులముగ ముచ్చటించిరి.

తీర్మానములు.

(1) రైతుల హక్కులను సాధించుటకై బద్ధకంకణులై కోతలు నూర్పుటమున్నగు రైతుజీవనాధారమగు యీపనులు తొందరలో దారుణముగ తేబడిన జమిందారుల జప్తులకు తాళి, నిర్బంధాలకు నిలచి యిల్లు, వాకలి, పెళ్ళాం, పిల్లలను పాటింపక ధైర్య సాహసములతో 20 దినాలకుపైగా నిర్బంధములో యుండి వచ్చినవారిని యీ సభవారు అభినందించుచున్నారు.

(2) పేట హుందామాల్కాదారువారు లేశమాత్రమైనా దయాదాక్షిణ్యాలు లేక జరిపిన నిర్బంధచర్యలను ఖండించుచున్నారు.

(3) ఋణనివారణచట్టు విషయములో అనవసర కాలహరణము పనికిరాదనియు, జమిందారులకు కష్టములు కలిగించుట కవకాశము యిచ్చెననియు, తమ విచారము ప్రకటించుచు, ఆచట్టము ఋణబాధితు లందరకు యుపయోగపడునటుల రాష్ట్రరైతుసంఘమువారి సూచనలను అనుసరించి విశాలపఱచవలసినదని ప్రభుత్వమును గోరుచు తీర్మానములు చేయబడెను.

చేళ్లకుప్పల సీళ్లు

తే 23-12-37 దీని బారువమాల్కాదారి గుమస్తాదారు శ్రీ గంటిజోగయ్యపంతుగారు, కార్జీ, కరణము, తలారులు, బంట్రోతులతో రైతు కట్టవలసియున్న శిస్తులకై కుప్పలను జప్తుచేసి సీళ్ళు వేయుటకై ఉ॥ 8 ఘం॥ బయలుదేరిరి.

ఈ సంగతి స్థానిక రైతుసంఘనాయకులగు శ్రీయుత గౌతు లచ్చన్న, దుర్ల బాసాహు, తెప్పల అప్పలస్వామి, పాపారావు మున్నగువారు తెలుసుకొని యేవిధముగా యీజప్తులు, సీళ్లువేయించుట సాగించెదరో తెలుసుకొనుటకు వెళ్ళిరి. పైవారు వెళ్ళసరికి బోగయ్యగారు అప్పుడే సగము తీసి నూర్చుతున్న కుప్పకు సీళ్ళులు వేసియున్నారు. రైతు సేవకులింతలో కలసుకొని యెవరికుప్పపై సీలు పడినదో భోగట్టా చేసారు. యే అసామిచేలు జప్తుచేసి సీలు వేసారో ఆ అసామి అక్కడ లేడు. సరేగదా ఆ అసామీ తాలూకా భూమి గుత్తక్రింద నున్న ఆచేను తెచ్చి వేరొకపొలమునందు వేసుకొని నూర్చుకుంటూయున్న పాయికారీరైతు స్వాధీనముక్రింద ఆచేను యుండెను. ఆ పాయికారీరైతుకుగానీ అపట్టాదారునికి యేవిధమైన నోటీసు యివ్వక, కుప్పకైనా అంటించక సీళ్లుమాత్రమ్ము బోగయ్యగారు ముందుగా వేసారు. ఇందుగూర్చి పైరైతుసేవకులు బోగయ్యగార్కి భోగట్టాచేసి యే ఆదరువు చూపక పూచీలేక, బాధ్యతలేక యీ విధముగా జరుపుట న్యాయమా! అని ప్రశ్నించారు. ఇరుపక్షములవారికి కొంతసంభాషణలు జరిగినపిమ్మట రాజీ యేర్పఱచుకొనుటగూర్చి సాయంత్రము రైతులసభ జరుపుటకు నిర్ణయింపబడెను, సీళ్ళు తీసివేయబడెను.

బారువ 25-2-37 } (ఒక విలేఖరి)

కృష్ణా జిల్లా రైతు సంఘము

కృష్ణాజిల్లా రైతుసంఘ సాధారణ సమావేశము తే 21-12-37 తేదీ సాయంత్రం గుడివాడ తాలూకా కాంగ్రెసు ఆఫీసునందు గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతక్రింద జరిగెను. యీతీర్మానములు యేకగ్రీవముగా ఆమోదింపబడెను.

1 మద్రాసు రైతుఋణబాధా నివారణ బిల్లునకు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమువారు సూచించిన సవరణలను బలపరచుచు ఆవిధముగా బిల్లును సవరించి చట్టము చేయగలందులకు మద్రాసు ప్రభుత్వమువారిని, శాసనసభ్యులను యీ సంఘమువారు కోరుచున్నారు.

2 గుడివాడతాలూకా కాంగ్రెసు కార్యవర్గసభ్యుడును, జిల్లారైతు సంఘ సహాయకార్యదర్శియు, కాంగ్రెసుసేవకులును అగు కానూరి బలరామయ్యగారున్నూ, జిల్లాకాంగ్రెసుసభ్యులగు కంచర్ల వెంకట్రామయ్యగారు కోడూరు వెంకట్రామయ్యగారు మొదలగు రైతుసంఘసభ్యులు యెల్లపుడు కద్దరు కట్టువారే అయినను వారి అఖిలభారత హరిపురకాంగ్రెసు అభ్యర్థిత్వ దరఖాస్తులను తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెసు యెన్నికోద్యోగి వారుకగా ఖద్దరుకట్టువారు కారనే ఆధారరహితమైన నేరమును మోపి నిరాకరించినందులకు యీ సభవారు వారి నిరంకుశ అక్రమచర్యను తీవ్రముగ ఖండించుచున్నారు.

3 కాంగ్రెసును, కాంగ్రెసుమంత్రివర్గమును బలపరచుట భారతరైతునాయకుడును, కాంగ్రెసునాయకుడునగు స్వామీ సహజానంద గారిని'మాంఘీరు' చాంపరాను మొదలగు జిల్లాలకు రాగ్దదని తీర్మానము ప్యాసుచేసిన జిల్లాకాంగ్రెసుకమిటీ చర్యను యీ సభవారు తీవ్రముగా ఖండించుచు, రైతుసంఘములు ప్రజలకు దౌర్జన్యమును బోధించుచున్నవని వారిని ఖండించుచూ ప్యాసుచేసిన బీహారురాష్ట్ర కాంగ్రెసుకమిటీవారి చర్యను యీ సభవారు తీవ్రముగా నిరసించుచూ యిట్టి చర్యలు కాంగ్రెసు తలపెట్టిన సంపూర్ణస్వాతంత్ర్య పోరాటమునకు భంగకరమని యీ సభవారు భావించుచున్నారు.

4 1347 ఫసలీకి శిస్తు రిమిషన్ విషయములో రైతువారీ గ్రామమునకు రిశెటిల్ మెంటు హెచ్చింపులను, పూర్తిగా తగ్గించుచూ, కృష్ణా గోదావరి డెల్టాలలోని జమీన్ దారీ భూములపై నీటితీరువ రు 6-4-0 లనుండి రు 5-12-0 కు మాత్రమే తగ్గించిన మద్రాసు ప్రభుత్వమువారి వుత్తర్వులు అధర్మము, అక్రమము కాన సదరు నీటితీరువనుకూడ 1929 సం॥ పు రీ సెటిల్ మెంటుకు పూర్వము వున్నట్లు రు 5/-కు తగ్గించవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.

సుంకర సూర్యనారాయణ
ప్రధాన కార్యదర్శి.



మీ రక్తమును విషపూరితము కానీయకుడు

వీటో



చర్మము మీదచిన్న పగులున్ననూ—అది చాల ప్రమాదకర మైనది. విషక్రిములు శరీరమునందు ప్రవేశించి రక్తమును విషపూరితము చేయుగలవు. రక్తప్రసరణ సుండలు మొతియు విషక్రిములతో నిండి ఆరోగ్యము ధ్వంసమగును. క్రిమి సంహారకమైన వీటో రాసినంతనే చర్మములో లీనమై విషక్రిములను నాశనము చేసి,రక్తమును విషపూరితము కాకుండ కాపాడును.

మీ శరీరముమీద ఎచటనైనను కోతగాని, పగులుగాని, వ్రణముగాని యున్నచో వీటో వాడుడు. చర్మవ్యాధులకు వీటో సాటిలేని మందు.

వీటో ప్రతిచోట దొరకును.

ఒక అణా బిళ్ల పంపువారికి శాంపిల్ ఉచితముగా పంపబడును

వివరములకు:

వీటో మాన్యుఫేక్చరింగ్ కంపెనీ, రాజమండ్రి.

PILESOL — CUREAL LABORATORY — BANGALORE CITY

పైల్‌సాల్

పైల్‌సాల్
వెల రు. 5—0—0
పోస్టేజిప్రత్యేకము

మొలల బాధ్యమునకు శస్త్రములేకనే పూర్తిగా నయమగునని గొప్పగొప్ప డాక్టరులవలన మెప్పుపొంది బ్రిటిషు గవర్నమెంటువారు రిజిస్టరుచేసిన విలువగల పైపూత ఔషధము:—

పైల్‌సాల్:—పురాతన, లో, వెలి. మొలలయినను, రక్తము చీము పడుట ఎంతఎక్కువలోను వెంటనే ఆపును. వ్రేలాడు పిలకలు, మందుపూతవలననే వైకిపోవును.

పైల్‌సాల్:—మంచి చల్లగా ఉండును. ఆసనమందు జిలను మంటలను, వెంటనే ఆపును. సుఖవిరేచనమును కలుగ చేయును.

ఉపయోగించు విధానము:—

కొంచెము వ్రేలితోతీసికొని బాధ్యస్థలములో లోనికివ్రేలును అరఅంగుళము పోనిచ్చి చుట్టును త్రిప్పవలెను. రోజుకు బాధ్యమునుబట్టి 2 లేక 3 సార్లు వాడవలెను. పథ్యములేదు.

యోగ్యతలు.

మిస్టర్. రన్‌చోడ్‌లాల్ గిరిధరలాల్ (బోచ్‌స్టేట్టునుండి ఒకఉత్తరంలో ఇలావ్రాస్తున్నారు):—

"పదేండ్లనుండి మొలలతో నేను బాధపడుతున్నాను. చాలడబ్బు ఖర్చుపెట్టి మందులవాడి ప్రయత్నించి ఆరోగ్యాన్నంతా పాడుచేసుకొన్నాను. చిట్టచివరకు మీపైల్‌సాల్ బాధనుతొలగించి తగిన సహాయము చేసింది.

2. మిస్టర్. మనిలాల్ నన్నిలాల్ గాంధి:—

"మొలలకై చాలడబ్బు వ్యయంచేసిన తదుపరి మీ ప్రఖ్యాతిగాంచిన పైల్‌సాల్‌తో సంతృప్తిపడితిని."

3. మిస్టర్. వి. సీ. రాఘవన్:—(ఓరియంటు గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్‌అస్యూరెన్సుకంపెనీ, వెల్లూరు ప్రతినిధి.)

" మా మేనల్లుడు 5 ఏండ్లనుండి మొలల వల్ల బాధపడుతున్నాడు. మీ పైల్‌సాల్ వాడాను. అతనికి పూర్తిగా త్వరగా నయమైనదని చెప్పడానికి సంతసించుతున్నాను."

4. మిస్టర్. సత్యవోలు సత్యనారాయణమూర్తిగారు రాజమండ్రి నుండి ఇలా వ్రాస్తున్నారు. "నేను మొలలకు చాలామందులువాడి విసుగు చెందాను. కానిపైల్‌సాల్ అద్భుతంగా నయముచేసింది."

క్యూరాల్ లేబ్రాటరి (రిజిష్టర్డు) బెంగుళూరు సిటి, (అనివార్యుడు.)

సుధా చంద్రిక

సీసా 1కి రు 2—0—0

సుధాచంద్రిక అనేకరోగ కారణములగు క్రిములను సంహరించి వ్యాధిని మొదలంట రూపుమాపును. మొదటి మోతాదుతో స్రావము కట్టివేయును. మూత్ర నాళమంతటి మంట పుండు నిర్మూలించును. ఇతరౌషధములకు లొంగని కేసు సహితము కుదుర్చును.

వసంతకుసుమాకరం

తు 1కి రు 10—0—0

వసంత కుసుమాకరం తు 1 కి రు 10—0—0 లు శాస్త్రీయముగ తయారు చేయబడినది. శరీరదారుఢ్యమును నరముల పటుత్వమునిచ్చును. అతి మూత్రము, మధుమేహము రోగములకు ప్రసిద్ధి కెక్కినది. కేట్లాగు ఉచితం.

క్షీరసముద్రం ఫార్మసీ,
రాజమండ్రి.

ఆంధ్రదేశ యువతీ యువకులు అర్థశాస్త్రజ్ఞులుగా, రాజకీయవేత్తలుగా, స్వాతంత్ర్య వీరులుగా, తయారు కావాలంటే, దేశదాస్యమును తొలగ ద్రోయాలంటే,

అతివాద గ్రంథ మండలి

పుస్తకాలు చదవండి. సభ్యులుగా చేరండి. చవుకలో_ గ్రంథాలు_ కరపత్రాలు ప్రకటిస్తాము.

వివరాలకు:—

అన్నాప్రగడ కామేశ్వర రావు
అతివాద గ్రంథ మండలి,
గుంటూరు.

Printed by V. Suryanarayana Sastry at Srinivasa Press
and Edited and Published by M. Annapurniah } Rajahmundry.

END OF VOLUME